ప్రజాశక్తి
శనివారం 25 ఫిబ్రవరి 2023 8 పేజీలు

గుంటూరు పల్నాడు

తాగునీటి సరఫరా అస్తవ్యస్తం

- మూడోరోజూ పూర్తవ్వని మరమ్మతులు
- శ్రీనగర్‌లో పైపులైను లింకులు ఊడి నీరు రోడ్డుపాలు
- నీటి సరఫరా పునురుద్ధరణపై సమాచారమివ్వని అధికారులు

మరమ్మతు పనుల్లో కార్మికులు, లింకులు ఊడి శ్రీనగర్‌లో వృథా అయిన నీరు (ఇన్‌సెట్)

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

లీకులను నియంత్రించేందుకు గుంటూరు పశ్చిమ నియోజకవర్గం పరిధిలో చేపట్టిన తాగునీటి పైపు లైన్ల మరమ్మతులు గురువారం సాయంత్రం ముగిశాయని, శుక్రవారం నుంచి నీటి సరఫరా చేస్తామని అధికారులు చేసిన ప్రకటన ఆచరణకు నోచుకోలేదు. శుక్రవారం కూడా చాలా ప్రాంతాల్లో నీటి సరఫరా కాలేదు. పాత పైపు లైన్ల స్థానంలో ఐదేళ్లక్రితం నిర్మించిన కొత్త పైపు లైన్లకు అనుసంధానం చేయగా శ్రీనగర్ ప్రాంతంలో లింకులు ఊడిపోవడంతో తాగునీరు రోడ్లపాలైంది. ఒక్కసారిగా తాగునీరు రోడ్లపైకి రావడంతో అధికారులు ఆదరాబాదరగా నీటి సరఫరా నిలిపేశారు. దీంతో లాడ్జి సెంటర్‌లోని హెల్‌ఎల్‌ఆర్ పరిధిలో పలు ప్రాంతాలకు శుక్రవారమూ నీరు సరఫరా కాలేదు. ఈ సమాచారం ప్రజలకు తెలియజేయలేదు. అయితే ప్రజలు ఇళ్లలోని నిల్వ నీటిని బయట పోసుకుని మోటార్లు ఆన్‌చేసి చూడగా నీరు రాకపోవడంతో తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. మరమ్మతులు పూర్తయ్యాయని, 2లో

గుంటూరు జిల్లా మంగళగిరిలో నిరసన

కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి తీవ్ర అన్యాయం

సిపిఎం ఆధ్వర్యంలో గుంటూరు, పల్నాడు జిల్లాల్లో నిరసనలు 4,5 లో

పల్నాడు జిల్లా పిడుగురాళ్లలో నిరసన

సభా వేదిక ఏర్పాటుకు తెచ్చిన సామగ్రి

సిఎం సభకు చురుగ్గా ఏర్పాట్లు

ప్రజాశక్తి-తెనాలి

ముఖ్యమంత్రి రాకకు తెనాలి ముస్తాబవుతోంది. ఈనెల 27న సిఎం రానున్న నేపథ్యంలో పనులను ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్‌తోపాటు స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు పర్యవేక్షిస్తున్నారు. యార్డు ప్రాంగణాన్ని మున్సిపల్ పారిశుధ్య కార్మికులు శుభ్రం చేస్తున్నారు. సభావేదికకు మార్కెట్ యార్డు ప్రాంగనాన్ని నిర్ణయించగా, హెలిప్యాడ్‌కు సుల్తానాబాద్‌లో ప్రైవేటు స్థలమైన కవిరాజా లేఔట్‌ను ఎంపిక చేశారు. సభా ప్రాంగణంలో ఏర్పాట్లు, హెలిప్యాడ్ ఏర్పాటు చేస్తున్న ప్రాంతాన్ని జిల్లా రూరల్ ఎస్పీ ఆరిఫ్ హఫీజ్ పరిశీలించారు. హెలిప్యాడ్ నుంచి సభాప్రాంగణానికి బారికేడ్ల ఏర్పాటు, హెలిప్యాడ్ వద్ద గ్రీన్ రూము, టెంట్లను ఏర్పాటుకు ఆదేశించారు. ఆయన వెంట సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ, లా అండ్ ఆర్డర్ అదనపు ఎస్పీ అనిల్‌కుమార్, క్రైమ్ అదనపు ఎస్పీ శ్రీనివాసరావు, ఎఆర్ అడిషనల్ ఎస్పీ కె.కోటేశ్వరరావు, తెనాలి డీఎస్పీ కె.స్రవంతిరాయ్, స్పెషల్ బ్యాంచి సిఐ ఉన్నారు. అలాగే ఏర్పాట్ల పర్యవేక్షణలో మున్సిపల్ కమిషనర్ ఎం.జస్వంతరావు, యార్డు చైర్‌పర్సన్ అవుతు సీత, అవుతు నాగేశ్వరరెడ్డి, యార్డు కార్యదర్శి జెవి సుబ్బారావు, మున్సిపల్ ఇంజినీర్ కె.శివనాగమల్లేశ్వరరావు ఉన్నారు.

పారిశుధ్య పనుల్లో కార్మికులు

రేపటి నుండి ఇంటర్ ప్రాక్టికల్స్

ఉమ్మడి గుంటూరు జిల్లాలో హాజరుకానున్న 35,881 మంది

ప్రజాశక్తి-గుంటూరు

ఇంటర్ ద్వితీయ సంవత్సరం సైన్స్ విద్యార్థులకు ఈనెల 26 నుండి ప్రాక్టికల్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా ఈ పరీక్షలకు 192 పరీక్షా కేంద్రాల్లో 35,881 మంది విద్యార్థులు హాజరు కానున్నారు. ఇందులో బైపిసి విద్యార్థులు 7117 మంది, ఎంపిసి విద్యార్థులు 28,772 మంది ఉన్నారు. పరీక్షల వివరాలు, ఏర్పాట్లపై ఇంటర్ విద్య ఆర్‌ఐఒ జి.సునీత శుక్రవారం సాంబశివపేటలోని ఆర్‌ఐఒ కార్యాలయంలో వివరించారు. ఈనెల 26 నుండి మార్చి 7 వరకూ, మార్చి 3వ తేదీ నుండి 7వ తేదీ వరకూ రెండు దశలుగా పరీక్షలు జరుగుతాయి. పరీక్షలకు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకూ, మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకూ పరీక్షలుంటాయి. విద్యార్థులను అర్ధగంట ముందే పరీక్షా కేంద్రంలోనికి అనుమతిస్తారు. నిర్దేశిత సమయంలోగా పరీక్షకు హాజరు కావాలని ఆర్‌ఐఒ సునీత తెలిపారు. విద్యార్థులకు హాల్‌టిక్కెట్స్, ల్యాబ్స్‌లో ఇతర ఏదైనా సమస్యలు ఎదురైనా సహాయం కోసం ఆర్‌ఐఒ కార్యాలయంలో ఏర్పాటు

వివరాలు వెల్లడిస్తున్న ఆర్‌ఐఒ సునీత

చేసిన 08632228528 నంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు. ప్రతి పరీక్షా కేంద్రంలో సిసి కేంద్రాలు ఏర్పాటు చేశామని, నిరంతరం సర్వర్‌కు అనుసంధానం చేసి పర్యవేక్షిస్తామని చెప్పారు. చీఫ్ సూపరింటెండెంట్ల వద్ద తప్ప ఎగ్జామినర్లు ఇతరులు ఎవరి వద్దా సెల్‌ఫోన్లు అనుమతి ఉండదని స్పష్టం చేశారు. గుంటూరు జిల్లాలో 97 కేంద్రాల్లో 21,261 మంది, బాపట్ల జిల్లా పరిధిలో 25 కేంద్రాల్లో 3893 మంది, పల్నాడు జిల్లాలో 70 కేంద్రాల్లో 10,727 మంది పరీక్ష రాస్తున్నారు. ప్రైవేటు కాలేజీల్లో ఎక్కడైనా ల్యాబ్‌లు పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయకుండా, విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పరీక్షల పకడ్బందీ నిర్వహణకు నాలుగు ఫ్లైయింగ్ స్క్వాడ్‌లు, డివిఇఒలు, అబ్జర్వర్లు నిరంతరం పర్యవేక్షిస్తారన్నారు. సమావేశంలో డిఇసి మెంబర్ శేఖర్‌బాబు పాల్గొన్నారు.

తల్లిని డంపింగ్ యార్డులో వదిలేసిన కొడుకు

ప్రజాశక్తి-తాడేపల్లి

మానవత్వం మంటగలిసింది.. తల్లిని డంపింగ్ యార్డులో వదిలేశాడో ప్రబుద్ధుడు. విజయవాడ గవర్నర్‌పేటకు చెందిన రామలక్ష్మి అనే 80 ఏళ్ల వృద్ధురాలిని తాడేపల్లి పట్టణంలోని బ్రహ్మానందపురం డంపింగ్‌యార్డు వద్ద గల క్వారీ గుంతల్లో గురువారం అర్ధరాత్రి దాటిన తర్వాత వదిలివెళ్లారు. కొడుకు చేసిన కర్కశపనికి చనిపోదామని అనుకున్నా చావడానికి కూడా ధైర్యం చాలలేదని ఆమె స్థానికులతో కన్నీటి పర్యంతమయ్యారు. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న అదికారులు బాధితురాలిని ఓ మిషనరీ సంస్థలో చేర్పించారు. బాధితురాలి కుటుంబ వివరాలను సేకరిస్తున్నారు.

సిఎం తెనాలి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు 2లో

శానిటేషన్ సెక్రెటరీ సస్పెన్షన్ 2లో

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

సిఎం తెనాలి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు

ప్రజాశక్తి-గుంటూరు

వైయస్సార్ రైతుభరోసా, పియం కిసాన్ మూడవ విడత ఆర్థిక సాయం పంపిణీ కార్యక్రమాన్ని పురస్కరించుకొని తెనాలి మార్కెట్ యార్డులో సోమవారం నిర్వహించే కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్.జగన్‌మోహన్‌రెడిక్డ పాల్గొంటున్న నేపథ్యంలో అధికారులు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి ఆదేశించారు. ఈ మేరకు ఏర్పాట్లపై కలక్టరేట్‌లో శుక్రవారం సమీక్షించారు. 27న ఉదయం 9.50 గంటలకు సిఎం తాడేపల్లి నుండి హెలికాప్టర్ ద్వారా 10.15 గంటలకు తెనాలిలోని కవిరాజ లేఅవుట్‌లో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్దకు చేరుకుంటారని, 10.35 గంటలకు సభా ప్రాంగణం వద్దకు చేరుకొని సభలో పాల్గొంటారని, 12.45 గంటలకు తాడేపల్లికి బయలుదేరుతారని వివరించారు. రైతులకు, ప్రజలకు అసౌకర్యం కలగకుండా తాగునీరు, మజ్జిగ, అల్పాహారం అందుబాటులో ఉంచాలని, నిర్దేశిత పార్కింగ్ ప్రాంతాలకు వాహనాలు తరలించాలని సూచించారు. సమావేశంలో సమావేశంలో ఎస్పీ ఆరిఫ్ హాఫీజ్, జెసి జి.రాజకుమారి, తెనాలి సబ్ కలెక్టర్ గీతాంజలిశర్మ, అసిస్టెంట్ కలెక్టర్ శివనారాయణశర్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎం.వెంకటశివరామిరెడ్డి, డిఆర్ఒ చంద్రశేఖర్‌రావు, ఆర్‌డిఒ ప్రభాకర్‌రెడ్డి, జెడ్పీ సిఇఒ జె.మోహన్‌రావు పాల్గొన్నారు.

శానిటేషన్ సెక్రెటరీ సస్పెన్షన్

ప్రజాశక్తి-గుంటూరు

నగరంలో పారిశుధ్య పనులు పక్కాగా జరగాలని, వార్డు సచివాలయాల వారీగా శానిటేషన్ కార్యదర్శులే పారిశుధ్య నిర్వహణకు పూర్తి భాధ్యత వహించాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి అన్నారు. పనుల నిర్వహణలో నిర్లక్ష్యంగా ఉండే శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, సెక్రెటరీలపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కమిషనర్ శుక్రవారం రాజాగారితోట, రైలుపేట, కొత్తపేట, బాలాజీనగర్, పాత గుంటూరు, పొన్నూరు రోడ్డు, జిటిరోడ్డు, నరసరావుపేటరోడ్డు తదితర ప్రాంతాల్లో పర్యటించి, పారిశుధ్య పనులను పరిశీలించి, పారిశుధ్య నిర్వహణలో నిర్లక్ష్యంగా ఉన్న శానిటేషన్ కార్యదర్శుల్లో ఒకరిని సస్పెండ్ చేయాలని, మరొకరికి ఛార్జ్ మెమో ఇవ్వాలని ఆదేశించారు. రోడ్లమీద కమర్షియల్ సంస్థలు వ్యర్థాలు వేసి ఉండటం, ప్లాస్టిక్ వినియోగంపై సంబంధిత టాస్క్‌ఫోర్స్ బంద సభ్యులపై చర్యలు తీసుకోవాలని ఎంహెచ్‌ఓను ఆదేశించారు. మణిపురం వంతెన వద్ద అపరిశుభ్రంగా ఉండటం, రాజగారితోట పరిధిలో పారిశుధ్యం సరిగా లేకపోవడం 38 వార్డు సచివాలయ శానిటేషన్ కార్యదర్శి నాగరాజుని విధుల నుండి సస్పెండ్ చేయాలని, 32వ సచివాలయ శానిటేషన్ కార్యదర్శి కోటయ్య నాయక్‌కి ఛార్జ్ మోమో ఇవ్వాలని ఆదేశించారు. క్రిష్ణమహల్ రోడ్‌లో కమర్షియల్ సంస్థల వారు వ్యర్థాలు రోడ్ మీద వేయడం, ప్లాస్టిక్ కవర్లు వినియోగించడంపై టాస్క్ ఫోర్స్ సిబ్బంది పై ఆగ్రహం వ్యక్తం చేసి, సంబందిత టాస్క్ ఫోర్స్ బృందం సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇప్పటికీ పారిశుధ్య సమస్యలపై ప్రజల నుండి ఫిర్యాదులు అందుతున్నాయని, పారిశుధ్యం సక్రమంగా లేని ప్రాంతాల్లో ఆయా కార్యదర్శి, ఇన్స్పెక్టర్రే భాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. మెయిన్ రోడ్లను ఉదయం 7 గంటలలోపే శుభ్రం చేయించాలని, స్వీపింగ్ మెషిన్ల ద్వారా డివైడర్ పక్కన శుభ్రం చేయించాలన్నారు. శానిటరీ సూపర్‌వైజర్లు ప్రతిరోజూ మరింత మెరుగ్గా పర్యవేక్షించాలని చెప్పారు. విధుల్లో నిర్లక్ష్యంగా ఉండే వారి పై చర్యలుకు సిఫార్స్ చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంహెచ్‌ఒ డాక్టర్ భానుప్రకాష్, ఎస్ఎస్‌లు ఆయుబ్ ఖాన్, రాంబాబు, శానిటేషన్ కార్యదర్శులు పాల్గొన్నారు.

ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో భారత్ కీలకం : వీసీ

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో భారతదేశం కీలక పాత్ర వహిస్తున్నదని విశ్వ విద్యాలయ ఉపకులపతి ఆచార్య రాజశేఖర్ పట్టేటి విద్యార్థులకు వివరించారు. ప్రపంచము లో మంచి మానవత్వమే మూలధనం అని అపారమైన మానవ వనరులు భారత దేశం లో పుష్కలంగా ఉన్నాయని పేర్కొన్నారు. విశ్వవిద్యాలయ కామర్స్ విభాగం ఆధ్వర్యంలో జరిగిన జాతీయ సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. నేడు భారత దేశం లో యువత కష్టపడితే భారత దేశం ప్రపంచదేశాలకు ఆదర్శంగా నిలిచే అవకాశం ఉన్నదని ఎంతో సమర్థవంతమైన మెరుగైన విద్యా ప్రమాణాలతో కూడిన యువత మనకి ఉందని పేర్కొన్నారు. మనదేశం లో అధిక జనాభా ఉన్నప్పటికీ అమెరికా ,కెనడా, జర్మనీ వంటి దేశాలు ఈ సూత్రాన్నే పాటిస్తున్నాయని, ఈ దేశాలకంటే ప్రపంచం లోని మరెన్నో దేశాలకంటే ఎక్కువ మానవ వనరులు మనకు ఉన్నాయని మానవత్వపు విలువలతో

విద్యా ప్రమాణాలతో విద్యార్థులు మెరుగైన ఫలితాలను సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమానికి ఆచార్య రామినేని శివరామ్ ప్రసాద్ అధ్యక్షత వహించారు.విశిష్ట అతిధులుగా బెంగళూరు విశ్వవిద్యాలయానికి చెందిన ఆచార్య మణి నారాయణప్పన్,భువనేశ్వర్‌కు చెందిన ఆచార్య లోకక్ నాథ్, ఆచార్య సుధావెప్ప, విక్రమ సింహపురి విద్యాలయంకు చెందిన ఆచార్య జవహర్ విశిష్ట అతిధులుగా ఆచార్య భట్టు నాగరాజు, ఆచార్య కనక దుర్గ,ఆచార్య సింహాచలం, భానురెడ్డి, డా సుదీర్, విష్ణు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

కీళ్ల మార్పిడిలో విప్లవాత్మక మార్పులు

ఆర్థోపెడిక్ రాష్ట్రస్థాయి సదస్సులో డాక్టర్ బూసిరెడ్డి నరేంద్రరెడ్డి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

ప్రస్తుతం అందుబాటులో ఉన్న అత్యధిక సాంకేతిక పరిజ్ఞానంతో కీళ్ల మార్పిడిలో విప్లవాత్మకమైన మార్పులకు శ్రీకారం చుట్టామని సీనియర్ జాయింట్ రీప్లేస్మెంట్ సర్జన్ సాయి భాస్కర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ అధినేత డాక్టర్ బూసిరెడ్డి నరేంద్ర రెడ్డి తెలిపారు. శుక్రవారం గుంటూరు మెడికల్ కళాశాలలోని జింఖానా ఆడిటోరియంలో ఆర్థోపెడిక్ సర్జన్ సొసైటీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ 52 రాష్ట్రస్థాయి సదస్సు జరిగింది. డాక్టర్ నరేంద్ర రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం కీళ్ల మార్పిడిలో రోబోటిక్ తరహా అత్యాధునిక సాంకేతిక పద్ధతులు అందుబాటులోకి వచ్చాయని అన్నారు. అయితే సాంకేతికతను ఒడిసిపట్టి రోగికి తక్కువ ఖర్చుతో అధునాతన వైద్య సేవలు అంది ఎలా చూడాల్సిన బాధ్యత మన పైన ఉందని సూచించారు. ప్రస్తుతం గుంటూరు నగరం దక్షిణ

మాట్లాడుతున్న డాక్టర్ బూసిరెడ్డి నరేంద్రరెడ్డి

భారతదేశంలోనే జాయింట్ రీప్లేస్మెంట్ హబ్ గా మారిందని తెలిపారు. వరల్డ్ క్లాస్ ఇంప్లాంట్స్ గుంటూరు నగరంలోని హాస్పిటల్స్ లో అందుబాటులోకి వచ్చాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సైతం వైయస్సార్ ఆరోగ్యశ్రీ కిందకు తుంటి మార్పిడి శస్త్ర చికిత్సను తీసుకురావడం పేద రోగులకు వరమని అన్నారు. యువ ఆర్థోపెడిక్ వైద్యులు తమ నైపుణ్యాన్ని పెంపొందించుకునేందుకు ఈ సదస్సు ఎంతగానో ఉపయోగపడుతుందని డాక్టర్ నరేంద్ర రెడ్డి పేర్కొన్నారు.

తాగునీటి సరఫరా అస్తవ్యస్తం

(మొదటి పేజీ తరువాయి)

నీటి సరఫరా చేస్తామన్న అధికారులు శ్రీనగర్‌లో వచ్చిన సాంకేతిక సమస్యపై ఎటువంటి ప్రకటన చేయలేదు.

గుంటూరులో 2013లో రూ.460 కోట్ల వ్యయంతో రక్షితనీటి పథకం నిర్మాణ పనులు ఐదేళ్ల క్రితం పూర్తి చేశారు. కానీ కొత్త పైపు లైన్లు చాలా ప్రాంతాల్లో వినియోగంలోకి తీసుకురాలేదు. ట్రయిల్ రన్ జరగలేదు. శుక్రవారం కొత్తపైపు వినియోగంలో రాగానే నీటి తాకిడికి ఒక్కసారిగా లింకులన్నీ ఊడిపోవడంతో శ్రీనగర్‌లో ఈ సమస్య వచ్చింది. ప్రపంచ బ్యాంకు నిధులతో చేపట్టిన భారీ ప్రాజెక్టుపై కార్పొరేషన్ అధికారులకు కనీస శ్రద్ధ లేకపోవడం వల్ల ఈ ప్రాజెక్టు చేపట్టి పదేళ్లయినా ఇంకా నీటి సరఫరా మెరుగుపడలేదు. నగరంలో నిత్యం ఏదో ప్రాంతంలో తాగునీటి సమస్య వెంటాడుతూనే ఉంది. మూణ్ణెలకోసారి మరమ్మత్తుల పేరుతో అధికారికంగా నీటి సరఫరా నిలిపివేస్తుంటారు. రూ.లక్షల్లో వెచ్చిస్తున్నా సమస్యకు శాశ్వత పరిష్కారం ఉండటం లేదు.

వరసుగా మూడ్రోజులపాటు నీటి సరఫరాతో పశ్చిమ నియోజకవర్గం పరిధిలోని లక్ష్మీపురం, స్తంభాలగరువు, గుజ్జనగుండ్ల, ఏటి అగ్రహారం, మార్కెట్ యార్డు, హౌసింగ్ బోర్డు కాలనీ, కోర్టు కాంపౌండ్, కెవిపి కాలనీ, వికాస్ నగర్, శ్యామలనగర్, హనుమయ్య నగర్, నెహ్రూనగర్, రాజీవ్‌గాంధీ నగర్, బొంగరాల బీడు, వసంతరాయపురం, శారదాకాలనీ రిజర్వాయర్ల పరిధిలో శుక్రవారమూ నీరు సరఫరా అవ్వలేదు. శ్రీనగర్‌లో పైపులైన్ల మరమ్మతులు పూర్తయితే శనివారం నీటి సరఫరా ఉండొచ్చని నగరపాలక సంస్థ ఇంజినీరింగ్ అధికారులు తెలిపారు.

సంగం జాగర్లమూడి నుండి గుంటూరు నగరానికి తాగునీరు సరఫరా జరిగే పైప్‌లైన్‌పై శలపాడు, సుద్దపల్లిడొంక వద్ద ఏర్పడిన లీకుల మరమ్మతులు శుక్రవారం ప్రారంభమయ్యాయి. దీంతో గుంటూరు తూర్పు నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాల్లో శుక్ర, శనివారాల్లో నీటి సరఫరా నిలిపివేశారు. ఎల్ఎల్ఆర్, ఎల్‌బి నగర్ పరిధిలో పూర్తిగా, బిఆర్ స్టేడియం రిజర్వాయర్ పరిధిలో పలు ప్రాంతాలకు నీటి సరఫరా లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గోరంట్ల, నగరాలు ప్రాంతాల్లో వారం రోజులపాటు తాగునీటి సరఫరాలో అంతరాయం ఏర్పడింది. బుధవారం నుంచి వచ్చే మంగళవారం వరకు చేపట్టిన మరమ్మతుల వల్ల రూరల్ మండలంలోని పలు గ్రామాలకు సరఫరా నిలిచింది. ట్యాంకర్లు కావాల్సిన వారు 98499 08397 నంబర్‌కు సంప్రదించొచ్చని కమిషనర్ తెలిపారు.

24 గంటల నీటి సరఫరా లక్ష్యంతో రూ.460 కోట్ల అంచనాలతో రూపొందించిన పథకం పూర్తి అయిందని చెబుతున్నా ఇప్పటికీ ఏ ప్రాంతంలో కూడా గంట పాటు సక్రమంగా కుళాయిలకు నీరు రావడం లేదు. ఇదే అంశంపై ప్రజా ప్రతినిధులు,కార్పొరేటర్లు కౌన్సిల్ సమావేశాల్లో ప్రతిసారీ మొత్తుకుంటున్నా ఇంజినీరింగ్ అధికారుల్లో మార్పు రావడంలేదు. పర్యవేక్షణా లోపం వల్ల కొన్ని ప్రాంతాలకు అవసరానికి మించి ఇవ్వడం, మరికొన్ని ప్రాంతాలకు అరకొరగా సరఫరా చేయడం పరిపాటైంది. ఇప్పటికీ విలీన గ్రామాలకు తాగునీటి సరఫరా సరిగా లేక ప్రజలు అల్లాడుతున్నారు. పన్నుల భారీగా వసూలు చేస్తూ కనీస సదుపాయల కల్పనపై నగరపాలక సంస్థ అధికారులు దృష్టి సారించడం లేదనే విమర్శలు వస్తున్నాయి.

పలుచోట్ల కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి - మాచవరం : తహశీల్దార్ కార్యాలయాన్ని పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అధికారులతో సమీక్ష అనంతరం పక్కనే ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి వైద్య సిబ్బందితో మాట్లాడారు. పిల్లుట్లలో కస్తూర్బా గాంధీ పాఠశాలను సందర్శించారు. పదో తరగతి విద్యార్థులు ఉత్తీర్ణత శాతాన్ని పెంచాలన్నారు. నాడు-నేడు నిధులతో ఆట స్థలాన్ని శుభ్రం చేయించాలని చెప్పారు. రుక్మిపురంలో సచివాలయంలోనూ సచివాలయం సిబ్బందితో మాట్లాడారు. మాచవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎక్కువ డెలివరీలు చేస్తున్నారని అభినందించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ వై.రాజగోపాల్, డిప్యూటీ తహశీల్దార్ సుబ్బారావు, ఎపిఎం శివశంకర్, సర్పంచ్ ఆర్.నరేష్ పాల్గొన్నారు.

రూ.60 వేల ఆదాయం.. రూ.22.66 లక్షల మోసం

ప్రజాశక్తి - తెనాలి: పట్టణంలోని ఐతానగర్‌కు చెందిన యువతి ఆన్‌లైన్ ట్రేడింగ్ మాయలో పడి మోసపోయింది. టూ టౌన్ పోలీసుల వివరాల ప్రకారం.. చేకూరి తరణి సాఫ్ట్వేర్ ఉద్యోగిని. ప్రస్తుతం వర్క్ ఫ్రం హోం కింద విధులు నిర్వహిస్తున్న ఆమె ఆన్‌లైన్ ట్రేడింగ్‌పై తన ఇంస్టాగ్రామ్‌లో వచ్చిన లింకును ఉపయోగించి, ఆన్‌లైన్ ట్రేడింగ్‌లో పెట్టుబడి పెట్టారు. తొలుత రూ.2వేలు పెట్టుబడి పెట్టి రూ.60 వేలు సంపాదించింది. క్రమంగా పెట్టుబడులు పెడుతూ వచ్చిన ఆమె ఈనెల 9న తన అకౌంట్‌ను పరిశీలించగా రూ.22.66 లక్షలు మాయమైనట్లు గుర్తించారు. దీంతో తాను మోసపోయినట్లు గుర్తించిన ఆమె ఆమె పోలీసులను ఆశ్రయించడంతో కేసు నమోదు చేశారు

భోజనాన్ని పరిశీలిస్తున్న న్యాయమూర్తి తదితరులు

న్యాయ సహాయం కావాలంటే చెప్పండి

సబ్‌జైలులో జూనియర్ సివిల్ జడ్జి పరిశీలన

ప్రజాశక్తి - వినుకొండ

జైలు నుండి విడుదలైన వారు సత్‌ప్రవర్తనతో మెలగాలని, నేరాలకు దూరంగా ఉంటూ మంచి పౌరులుగా జీవించాలని వినకొండ జూనియర్ సివిల్ జడ్జి ఎ.తౌషిద్ హుస్సేన్ సూచించారు. స్థానిక సబ్‌జైలును ఆయన శుక్రవారం సందర్శించి ఖైదీలతో మాట్లాడారు. వారి ఆరోగ్య, ఇతర సమస్యలపై వివరాలడిగారు. ఖైదీలకు అందిస్తున్న ఆహారాన్ని పరిశీలించారు. న్యాయ సహాయం కావాలంటే తమకు తెలపాలని సూచించారు. అనంతరం జైలు గార్డెన్‌ను పరిశీలించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎ.సామ్రాజ్యం, పివి రమణరెడ్డి, కె.చెన్నకేసవరెడ్డి, పి.గౌస్ మొహిద్దీన్ ఖాన్, ఎం.శ్రీనివాసరావు, వి.శివశంకర్‌బాబు, సిహెచ్ బ్రహ్మం, జైలు సూపింటెండెంట్ మధుసూదన్‌రావు పాల్గొన్నారు.

రేపు విఆర్‌ఎల సంఘం పల్నాడు జిల్లా విస్తృత సమావేశం

ప్రజాశక్తి-సత్తెనపల్లి

గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం పల్నాడు జిల్లా విస్తృత సమావేశం ఆదివారం ఉదయం 10 గంటలకు సత్తెనపల్లిలోని పుతుంబాక వెంకటపతి భవన్‌లో నిర్వహిస్తామని సంఘం జిల్లా అధ్యక్షులు షేక్ బందగి సాహెబ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు పెద్దన్న, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలకాశి హాజరవుతారని, విఆర్‌ఒలందరూ పాల్గొనాలని కోరారు.

'సర్వీస్ నౌ టెక్నాలజీ'పై అవగాహనతో మంచి ఫలితాలు

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

కెఎల్ విశ్వవిద్యాలయంవిద్యార్థులకు సర్వీస్ నౌ టెక్నాలజీల గురించి అవగాహన సదస్సును ఈ నెల 22,23,24 తేదీల్లో మూడు రోజులపాటు నిర్వహించారు. స్కిల్ అభివృద్ధి విభాగం ప్రారంభించిన సర్వీస్ నౌ టెక్నాలజీ హాక్ థాన్ కు స్కిల్ అభివృద్ధి డీన్ డాక్టర్ ఎ.శ్రీనాథ్ అధ్యక్షత వహించగా, సర్వీస్ నౌ సంస్థ వర్క్ ఫోర్స్ అభివృద్ధి నిపుణులు భాస్కర్, అంతర్జాతీయ సర్వీస్ నౌ సంస్థ సీనియర్ డైరెక్టర్ డిసి అప్లికేషన్ డెలివరీ అనిత మందా, క్లయింట్ సక్సెస్ మేనేజర్ సర్వీస్ నౌ ప్రవీణ్ కుమార్, సర్వీస్ నౌ బాగస్వామి సంస్థ అయిన జీ టెక్ నో సిఇఒ, వ్యవస్థాపకులు విద్యాసాగర్ లు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. కంప్యూటర్ సైన్స్, ఇంజనీరింగ్ విబాగాలకు చెందిన విద్యార్థులు, అధ్యాపకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. హ్యాక్ థాన్‌లో పలువురు విద్యార్థినీ విద్యార్థులు బహుమతులు గెలుచుకున్నారు. ఈ సందర్భంగా సర్వీస్ నౌ వర్క్ ఫోర్స్ అభివృద్ధి నిపుణులు భాస్కర్ మాట్లాడుతూ తమ సంస్థ అంతర్జాతీయ స్థాయిలో ఎంతగానో వినియోగదారుల మన్ననలు పొందు కుంటుందన్నారు. సర్వీస్ నౌ టెక్నాలజీ పట్ల అవగాహన పెంచుకోవడం వలన విద్యార్థులు ప్రాంగణ ఎంపికల్లో మంచి ఫలితాలను సాధించవచ్చని తెలిపారు.`కెఎల్ విశ్వ విద్యాలయ వైస్ ఛాన్సలర్ డాక్టర్ జి.పార్థసారధి వర్మ మాట్లాడుతూ తమ విశ్వవిద్యాలయంలోని విద్యార్థులందరూ మంచి ఫలితాలను సాధించడం తమకు ఎంతగానో గర్వ కారణంగా ఉందన్నారు. ఈ సందర్భంగా 500 మంది విద్యార్థులు గ్లోబల్ సర్టిఫికేట్ పొందినట్లు శ్రీనాథ్ తెలిపారు. హ్యాక్ థాన్‌లో ప్రతిభ కనబరిచిన వారికి విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ ఎ.జగదీష్ చేతుల మీదుగా బహుమతి ప్రదానం చేశారు.

సర్వీస్ నౌ ప్రతినిధి అనితను సత్కరిస్తున్న విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ ఎ.జగదీష్, డీన్ డాక్టర్ శ్రీకాంత్

ఎఎస్ఎన్ ఫార్మసీలో నేడు అంతర్జాతీయ సదస్సు

ప్రజాశక్తి-తెనాలి

స్థానిక బుర్రిపాలెం రోడ్డులోని ఏఎస్ఎన్ ఫార్మసీ కళాశాల్లో శనివారం ఉదయం 9.30 గంటలకు 'రోల్ అండ్ ఫ్యూచర్ ప్రాస్పెక్ట్స్ ఆఫ్ రెగులేటరీ ఎఫైర్స్' అంశంపై అంతర్జాతీయ సెమినార్ నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ డాక్టర్ కె.వెంకటరమణ తెలిపారు. ఏపిటిఐ అండ్ ఐపిఏ రాష్ట్ర శాఖ సహకారంతో నిర్వహిస్తున్న సెమినార్‌లో కామన్‌వెల్త్ ఫార్మసిస్ట్స్ అసోసియేషన్ ప్రొఫెషనల్ సెక్రటరీ డాక్టర్ రావ్ వడ్లమూడి, మలేషియాకు చెందిన ఫార్ములేషన్ యూనిట్ ప్రొడక్ట్ డెవలప్‌మెంట్ డిపార్ట్‌మెంట్ జనరల్ మేనేజర్ డాక్టర్ సునీల్‌కుమార్ అగర్వాల్ ముఖ్యవక్తలుగా పాల్గొంటున్నట్లు తెలిపారు. ఏఎస్ఎన్ విద్యాసంస్థల చైర్మన్ అన్నాబత్తుని శివకుమార్ పర్యవేక్షణలో సెమినార్ జరుగుతుందన్నారు.

మేడికొండూరు నూతన సిఐగా వాసు

ప్రజాశక్తి- మేడికొండూరు

మేడికొండూరు మండల నూతన సీఐగా కె వాసు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో మేడికొండూరు ఎస్సైగా రెండు నెలలు పనిచేసిన అనుభవం ఆయనకు ఉంది. గతంలో వాసు యాంటీ నక్సల్స్ స్క్వాడ్,భారత సరిహద్దు దళం,మంగళగిరి ప్రత్తిపాడు తాడేపల్లి నల్లపాడు పోలీస్ స్టేషన్లలో ఎస్ఐగా,సీఐగా ఓల్డ్ గుంటూరు ట్రాఫిక్, సిసిఎస్ నందు పనిచేశారు. సంచలనం సృష్టించిన రమ్య హత్య కేసు విషయంలో ముద్దాయికి ఉరిశిక్ష పడటంలో కీలక పాత్ర పోషించారు సీఐ వాసు. యూనియన్ హోమ్ మిని స్టర్ మెడల్,డిజిపి కమాండర్ మెడల్ ఇలా ఎన్నో సేవ పుర స్కార అవార్డులు వాసుకు లభించాయి.బాధ్యతలు స్వీకరించిన అనంతరం విలేకరులతో సిఐ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించడంలో తన వంతు కషి చేస్తానని, ప్రజలకు ఏమైనా ఇబ్బందులు కలిగితే నేరుగా తననే సంప్రదించాలని ఆయన అన్నారు. మండలంలో సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దష్టిని ప్రత్యేక దృష్టిని సారించి నున్నట్లు తెలిపా తెలిపారు.

ఎమ్మెల్యే ఆర్కేకు ఎసి టెక్నీషియన్ల వినతి

ప్రజాశక్తి - మంగళగిరి: మంగళగిరిలో అమరావతి రిఫ్రిజిరేషన్ అండ్ ఎయిర్ కండిషనర్ టెక్నీషియన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు తమ సమస్యలపై శుక్రవారం ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి(ఆర్కే)ను కలిశారు. స్థానిక నగరపాలక సంస్థలో ఓ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే ఆర్కేను అసోసియేషన్ ప్రతినిధులు కలిసి తాము ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు.

రేపు 'సంఘర్షణ' పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి - మంగళగిరి: ప్రజా కవిత్వాన్ని సృజిస్తున్న గోలి మధు సంఘర్షణ కవితా సంపుటి రూపంలో పుస్తకంగా రూపొంది ఈనెల 26న ఉదయం 10 గంటలకు స్థానిక శ్రీ మార్కండేయ పద్మశాలీయ కళ్యాణమండపం లో ఆవిష్కరించనున్నట్లు మంగళగిరి సాహితీ కళా వేదిక కన్వీనర్ గుత్తికొండ ధనుంజయరావు తెలిపారు.

2న విజయవాడలో సిపిఐ పోరుబాట మహాధర్నా

ప్రజాశక్తి-తెనాలి: ప్రజాసమస్యలపై సీపిఐ చేపట్టిన పోరుబాటలో ప్రజలంతా భాగస్వాములు కావాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్ పిలుపునిచ్చారు. స్థానిక గాంధీనగర్‌లోని కార్యాలయంలో శుక్రవారం పోరుబాట వాల్‌పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ జగనన్న కాలనీల్లో గృహ నిర్మాణాలకు ప్రభుత్వ సాయం చాలదని, లబ్ధిదారులకు కనీసం రూ.5లక్షల చొప్పున చెల్లించాలని, టిడ్కో గృహాలను తక్షణమే అబ్దిదారులకు కేటాయించాలని, పేదలకు పట్టణంలో రెండు సెంట్లు, గ్రామాల్లో మూడు సెంట్ల చొప్పున నివేశన స్థలాలు కేటాయించాలని కోరుతూ పోరుబాట చేపట్టామన్నారు. సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి చెరుకుమల్లి సింగారావు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు పాశం వెంకటేశ్ పాల్గొన్నారు.

రేపు 'పొన్నూరు రోటరీ' ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్యశిబిరం

ప్రజాశక్తి-పొన్నూరు రూరల్ : ఈ నెల 26న పెదకాకాని శంకర కంటి ఆసుపత్రి వారు ఉచితంగా కంటి వైద్య శిబిరం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించనున్నట్లు రోటరీ క్లబ్ పొన్నూరు అధ్యక్షులు బోడపాటి రామారావు తెలిపారు. రోటరీ క్లబ్ పొన్నూరు,దాత రావిపాటి మల్లిఖార్జున రావు , చింతలపూడి సహకారంతో ఈ ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఉచితంగా కంటి పరిక్షలు చేసి, శుక్లము ఉన్నవారికి ఆపరేషన్ చేయబడుతున్నదని తెలిపారు. వైద్య శిబిరానికి వచ్చేవారు ఆరోగ్యశ్రీ కార్డు, ఆధార్ కార్డు, ఓటర్ కార్డు జిరాక్స్ కాపీ లు , కుటుంబ సభ్యుల ఫోను నెంబర్ తప్పనిసరిగా తీసుకురావాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. సెక్రెటరీ బండారుపల్లి శ్రీనివాసరావు , క్యాంపు కోఆర్డినేటర్ నన్నపనేని బాలకష్ణ. తదితరులు పాల్గొన్నారు.

మిర్చి నిల్వలు

బ్యాగులు

మిర్చి దిగుమతి	: 1,06,231
మిర్చి ఎగుమతి	: 1,12,995
మిర్చి నిల్వ	: 80,610

మిర్చి ధరలు

రూపాయలలో

334	8,000 - 20,500
నెం.5	13,000 - 21,500
273	12,000 - 23,200
341	9,000 - 21,800
4884	10,500 - 17,700
సూపర్ 10	13,500 - 19,500
నాన్ ఏసి	
తేజ	7,500 - 21,000
బడిగి	10,000 - 25,500
దేవనూరు డీలక్స్	9,000 - 23,000
తాలుకాయలు	5,000 - 12,500

PUBLIC NOTICE.
IN COURT OF THE PRIL SENIOR CIVIL JUDGE, NARASARAOPET.
S.O.P 1/2023

Between:-
1) Ghanta Siva Prasad,
2) Kolli SaSarada,
3) Vunnam Anjali Devi .. Petitioners
AND
NIL.. Respondents

పై నెంబర్ పిటిషన్ లో పిటిషనర్స్ 1 to 3 శ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు నందు వారసత్వ సర్టిఫికెట్ ఇప్పించవలసిందిగా S.O.P దాఖలు చేసుకుని ఉన్నారు. సదరు పిటిషనర్లకు వారసత్వ సర్టిఫికెట్ మంజూరు చేయుటకు ఎవరికైనా ఏమైనా అభ్యంతరములు ఉన్న యెడల ది. 23-03-2023 న ఉదయం 10:30 ని.లకు శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై మీయొక్క ఆక్షేపణలు తెలుపుకొనగలరు.

శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో
వాయిదా ది.23-3-2023 ఇట్లు.

M. HARISH KUMAR, Advocate,
D/44, NSP COLONY, LINGAMGUNTLA,
NARASARAOPET, PALNADU Dt"
Cell.No. 9000727483.

NOTICE
IN THE COURT OF THE HON'BLE III ADDL.JUNIOR CIVIL JUDGE::GUNTUR
O.S.No:1032/2022

Between:
Katta Rambabu ….Plaintiff
And
Annapureddy Nagi Reddy ….Defendant
To,
Annapureddy Nagi Reddy ,S/o.Annapureddy Sambi Reddy,R/o.Flat No.5B,5th Floor, K.R.Villas,Vidya Nagar Extension, Guntur-522007

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా నోటీసు/సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు Substitute Service ద్వారా పేపరులో ప్రకటన ద్వారా తెలియపరచమని ఆర్డరు వేయగా,సదరు ఆర్డరు ప్రకారము మీరు ది:13-03-2023న ఉ. గం.10-30 ని.లకు పై తెలిపిన కోర్టునకు మీరు స్వయంగా కాని, మీ అడ్వకేటు ద్వారా గాని హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియపరచుకొనవలయును. లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని తెలియపరచటమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:13-03-2023

యస్.మార్కండేయులు, కంతేటి శ్రీనివాస రావు,
వాది తరపు న్యాయవాదులు,
గుంటూరు.

IN THE COURT OF THE MACT CUM X ADDL CHIEF JUDGE, CITY CIVIL COURT : AT : HYDERABAD,
O.P.NO.1805 OF 2021

Between:
Allaka J V S B L Srinivas & others .. **Petitioner**
AND
I. Surendra Babu & Others .....**Respondents**
To
1. Dhulipalli Kalyan, S/o: Seshadri, age; Major, Occ: Car owner, R/o: 5-314, MainRoad, Narasraropet,Guntur Dist, A.P -522601 ....**R-2**

Whereas the above named Petitioners have filed the above O.P. against you and another for grant of compensation under the M.V. Act.

Please take notice that the above O.P. stands posted to 23-03-2023 for your appearance you are required to appear before Hon'ble Court at 10:30 am on the above date either in person or through and advocate failing which the matter will be decided exparte.

//BY ORDER OF THE COURT//
C.SATISH KUMAR REDDY,
ADVOCATE,
Plot No:36/1 #3-125/36, Shanthinagar Colony, Uppal Hyderabad-39

మహారాజ శ్రీ నరసరావుపేట అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
O.S. NO. 76/ 2021

BETWEEN:-
లోకిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి. ...... వాది
పొందుగుల బ్రహ్మారెడ్డి... ......ప్రతివాది
To,
పొందుగుల బ్రహ్మారెడ్డి S/o వెంకటేశ్వర రెడ్డి D.NO 27-1 , లాయర్స్ స్ట్రీట్, కొత్తపేట, వినుకొండ, పల్నాడు జిల్లా.

పై నెంబర్ దావాలో ఇందలి ప్రతివాది మీద దావా దాఖలు చేయగా శ్రీ కోర్టు వారి ద్వారా మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినను ఈ దావా వ్యవహారం తెలిసి కూడా నోటీసులు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున సదరు శ్రీ కోర్ట్ వారు ఈ పేపర్ ప్రకటన ద్వారా మీకు నోటీసు నిమిత్తం తెలియపరచడమైనది. ది 13-3-2023 వ తేదీకి వాయిదా అయి ఉన్నది. కనుక సదరు వాయిదా తేదీన ఉదయం 10:30 కు శ్రీ కోర్ట్ వారి ఎదుట స్వయంగా కానీ న్యాయవాది గారి ద్వారా కానీ హాజరై మీకు గల ఆక్షేపనలు తెలుపుకొనవలెను.

శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో
వాయిదా ది.13-3-2023 ఇట్లు.

శ్రీగిరిరాజు నాగేశ్వరరావు
(SGSPNR) వాది తరపు న్యాయవాది,
నరసరావుపేట, పల్నాడు జిల్లా.
Cell:No.9441081262

IN THE COURT OF THE MACT CUM X ADDL CHIEF JUDGE, CITY CIVIL COURT : AT : HYDERABAD,
O.P.NO.1771 OF 2021

Between:
G. Supraja .. **Petitioner**
AND
I. Surendra Babu & Others .....**Respondents**
To
1. Dhulipalli Kalyan, S/o: Seshadri, age; Major, Occ: Car owner, R/o: 5-314, MainRoad, Narasraropet,Guntur Dist, A.P -522601 ....**R-2**

Whereas the above named Petitioners have filed the above O.P. against you and another for grant of compensation under the M.V. Act.

Please take notice that the above O.P. stands posted to 23-03-2023 for your appearance you are required to appear before Hon'ble Court at 10:30 am on the above date either in person or through and advocate failing which the matter will be decided exparte.

//BY ORDER OF THE COURT//
C.SATISH KUMAR REDDY,
ADVOCATE,
Plot No:36/ 1 #3-125/36, Shanthinagar Colony, Uppal Hyderabad-39

IN THE COURT OF THE HON' BLE ADDL, SENIOR CIVIL JUDGE, NARASARAOPET.
IP. NO. : 21/ 2020.

Between:-
Shaik Sapa Dariyavali. .... Petitioner.
AND.
Shaik Basheer And 3 Other's. .... Respondents.
To,
R3) Bathula Koti Reddy S/o Rami Reddy, Chit's Business, Flat No. 201, Bommarillu Apartment , Rami Reddypet, NARASARAO PET. (T&M) (JCJC) Palnadu Dt.
R4) Shaik Mohammad Salam S/o Ani Bude, Gunny Business, D.NO. 6-44, SRKT Colony, 13th Lane, NARASARAOPET, (T&M) (JCJC) Palnadu Dt.

పిటిషనరు మీపై కేసు పరిష్కార నిమిత్తం కేసు దాఖలు చేసి ఎన్ని పర్యాయములు శ్రీ కోర్టు వారి ద్వారా సమన్లు పంపినను మీరు ఉద్దేశపూర్వకముగా తీసుకోనందు వలన శ్రీకోర్టు వారు ఈ పేపర్ ప్రకటన ద్వారా సమన్లు ఆర్డర్ చేసి యున్నారు. 27-02-2023 కి వాయిదా అయి ఉన్నది. సదరు వాయిదా తేదీన మీరు స్వయంగా కానీ వకీల్ గారి ద్వారా కానీ ఉదయం 10:30 ని.లకు కోర్టు వారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియపరచుకొనవలెను. లేని యెడల పరోక్షమందు తీర్మానించబడునని ఇందుమూలంగా మీకు తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో)
వాయిదా ది.27-02-2023.

ఇట్లు.
D. MALLA REDDY,
D.Chinnapa Reddy,
Advocates,
Prakash Nagaer, NARASARAOPET.
PALNADU Dt.

మహారాజశ్రీ పొన్నూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జిగారి కోర్టులో.
ఓ.యస్.నెం:77/2022

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పొన్నూరు బ్రాంచి మేనేజరు, పొన్నూరు పట్టణం, గుంటూరు జిల్లా ....వాది.
ఎదిరి,
నక్కల తిమోతిజాకబ్, ...ప్రతివాది.
శ్రీ నక్కల తిమోతి జాకబ్,
S/o. నక్కల యాకోబ్, వ్యవసాయం,
డోర్ నెం.1-47సి, మాచవరం పోష్టు,
పొన్నూరు మండలం, గుంటూరు జిల్లా.

పై నంబరుగల దావాలో వాది, ప్రతివాదుల నుండి లోను బాకీవసూలు నిమిత్తమై దావా దాఖలు చేయగా సదరు దావాలో వాది ప్రతివాదికిగాను శ్రీ కోర్టువారి ద్వారా నోటీసులు పంపినను ప్రతివాది గ్రామములో వుండి కూడా తీసు కొనకుండా కాలయాపన చేయుచున్నందువ సదరు ప్రతివాదిపై శ్రీ కోర్టువారు సబ్ స్టిట్యూట్ సర్వీసెస్ పేపరు పబ్లికేషన్ ద్వారా తెలియచేయమనిది:01-03-2023 వాయిదా వేసినారు. ఆరోజు ఉదయం 10.30 గం.లకు పైకోర్టువారి ఎదుట మీరు స్వయముగాగాని, లేదా,న్యాయవాది ద్వారాగాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకోవలయును. లేనిచో శ్రీకోర్టువారు మీ పరోక్షంలో తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)
వాయిదా తేది: 01-03-2023 ఇట్లు.

పొందుగల జయరాజు,
అడ్వకేట్ & నోటరీ, మార్కెట్ సెంటర్,
పొన్నూరు - 522124,
సెల్: 9849544793.

సమీక్షలో మాట్లాడుతున్న జిల్లా వైద్యాధికారి శోభారాణి

మాతృమరణాలపై వివరాలు సేకరిస్తాం

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

మాతృ మరణాలకు వీల్లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి (డిఎంహెచ్ఒ) జి.శోభారాణి సూచించారు. ఈ మేరకు అధికారులు, సిబ్బందితో తన కార్యాలయంలో శుక్రవారం సమావేశమయ్యారు. ఫిబ్రవరిలో జరిగిన మాతృ మరణాలను కమిటీ సభ్యులకు వివరించారు. కమిటీ సభ్యుల సమక్షంలో ప్రైవేటు, ప్రభుత్వ వైద్యులను విచారించి మరణాలకు సంబంధించిన కారణాలను తెలుసుకుంటామన్నారు. అనంతరం లింగ నిర్ధారణ చట్టం వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. డిసిఎస్‌హెచ్ రంగారావు, డిప్యూటీ డిఎంహెచ్ఒ మంత్రనాయక్, డిఐఒ గీతాంజలి, వసంతరాయ, హనుమకుమార్,. నాగపద్మజ పాల్గొన్నారు.

అరుణ్‌ను సత్కరిస్తున్న తహశీల్దార్ తదితరులు

కంప్యూటర్ ఆపరేటర్‌కు హైకోర్టులో ఉద్యోగం

ప్రజాశక్తి - దాచేపల్లి

స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేస్తున్న అరుణ్ హైకోర్టులో ఉద్యోగానికి ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా అరుణ్‌ను తహశీల్దార్ మేరీకనకం, ఇతర ఉద్యోగులు, సిబ్బంది శుక్రవారం సత్కరించారు. అరుణ్ మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

వైసిపి నాయకునిపై భార్య దాడి

ప్రజాశక్తి - బెల్లంకొండ : వివాహేతర సంబంధం నేపథ్యంలో వైసిపి నాయకునిపై అతని భార్య దాడి చేసిన ఘటన మండల కేంద్రమైన బెల్లంకొండలో శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం.. వైసిపి నాయకుడు, ఆ పార్టీ బెల్లంకొండ గ్రామ మాజీ అధ్యక్షుడు గుర్రాల కరిముల్లా మరో మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకుని తనను చిత్రహింసలకు గురిచేస్తున్నాడంటూ భార్య దాడి చేసింది. ఇది తెలిసిన పోలీసులు అక్కడికి చేరుకుని గాయాలపాలైన కరిముల్లాను 108 ద్వారా సత్తెనపల్లి ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

మెస్ ఛార్జీలు నెలకు రూ.2500 ఇవ్వాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి - నరసరావుపేట : సాంఘిక సంక్షేమ, గురుకులాల్లో చదువుతున్న పేద విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలంటే ప్రభుత్వం ప్రకటించిన మెస్ చార్జీలు సరిపోవని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) పల్నాడు జిల్లా అధ్యక్షులు కోట సాయికుమార్ పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన జారీ చేశూరు. నెలకు రూ.2500 మెస్ ఛార్జీలు పెంచాలని, మెనూ అమలుపై ఫుడ్ కమిషన్ ఛైర్మెన్ ఆధ్వర్యంలో ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని కోరారు. 3,4 తరగతులకు రూ.1150, ఐదో తరగతి నుండి 10 తరగతుల విద్యార్థులకు రూ.1400, ఇంటర్, ఆపైన తరగతుల వారికి రూ.1600 పెంచినట్లు ప్రభుత్వం ప్రకటించిందని, ఇవి ఎలా సరిపోతాయని ప్రశ్నించారు. మెస్, కాస్మొటిక్ ఛార్జీలు పెంచి ఐదేళ్లయ్యిందని, ఈ కాలంలో ధరలు రెండింతలు పెరిగాయని గుర్తు చేశారు. పౌష్టికాహారం అందాలంటే నెలకు రూ.2500 ఇవ్వాలని, రెండేళ్లుగా నిలిపేసిన కాస్మొటిక్ ఛార్జీలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.

ప్రజలను విస్మరించిన కేంద్ర బడ్జెట్

నరసరావుపేట, ముప్పాళ్లలో అధికారులకు వినతిపత్రాలు ఇస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి - నరసరావుపేట

కేంద్ర బడ్జెట్లో రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిందని, ప్రధాన రంగాలకు అరకొర నిధులు కేటాయించి కార్పొరేట్లకు లక్షల కోట్ల రాయితీలిచ్చారని సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎపూరి గోపాలరావు విమర్శించారు. సిపిఎం దేశవ్యాప్త పిలుపులో భాగంగా కేంద్ర బడ్జెట్‌కు వ్యతిరేకంగా పల్నాడు జిల్లాలోనూ శుక్రవారం ఆందోళనలు చేపట్టారు. ఇందులో భాగంగా స్థానిక ఆర్‌డిఒ కార్యాలయం వద్ద ఆ పార్టీ శ్రేణులు నిరసన తెలిపి కార్యాలయ ఏవో చంద్రారెడ్డికి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా గోపాలరావు మాట్లాడుతూ దేశంలో నెలకు 10 లక్షల మందికి పైగా నిరుద్యోగులవు తున్నారయని, అయినా ఉపాధి కల్పనకు నిధులు కేటాయించలేదని చెప్పారు. పోలవరానికి తూతు మంత్రంగా నిధులు కేటాయించారని, పల్నాడు ప్రాంతానికి అవసరమైన వరికపూడిసెల ప్రాజెక్ట్ నిర్మాణానికి కనీసం అటవీశాఖ అనుమతులైనా ఇవ్వలేదని విమర్శించారు. వ్యవసాయ, అనుబంధ రంగాలకు నిధులు పెంచాల్సి ఉన్నా కోతలు విధించారని, మొత్తంగా ప్రజల సంక్షేమాన్ని కేంద్ర బడ్జెట్ విస్మరించిందని విమర్శించారు. అదానీ అవినీతిపై కేంద్రం సరిగా స్పందించడం లేదని, దీనిపై పార్లమెంటరీ కమిటీ వేసి వాస్తవాలను వెల్లడించాలని డిమాండ్ చేశారు. నిరసనలో నాయకులు డి.శివకుమారి, కె.రామారావు, ఐ.కోటేశ్వరరావు, సిలార్‌మసూద్, హుస్సేన్, మస్తాన్‌వలి, వెంకయ్య, జిలాని మాలిక్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పిడుగురాళ్ల : పట్టణంలోని పోలీస్‌స్టేషన్ ఏరియాలో అంబేద్కర్ బొమ్మ వద్ద సిపిఎం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. సిపిఎం మండల కార్యదర్శి టి.శ్రీనివాసరావు మాట్లాడారు. వ్యవసాయ కార్మికులు, పేదలకు ఆదరువైన ఉపాధి హామీ చట్టానికి 30 శాతం నిధులు కోత పెట్టారని, కేటాయింపుల్లో రాష్ట్రానికి మొండి చేయి చూపారని విమర్శించారు. పోలవరం ప్రాజెక్టు, విశాఖ రైల్వే జోన్, కడప ఉక్కు, దుగ్గరాజపట్నం ఓడరేవుకు నిధులు ఎందుకు కేటాయించలేదని ప్రశ్నించారు. నిరసనలో నాయకులు ఎస్.వెంకటకృష్ణ, సిహెచ్ ముక్కంటి, షేక్ బాబు, పుల్లయ్య, వెంకయ్య, దేవా, చిన్న, సైదులు, లింగయ్య, హనుమంతరావు, కనకారావు, దాసు, కోటేశ్వరరావు, హుస్సేన్ బాబు పాల్గొన్నారు.

సిపిఎం ఆధ్వర్యంలో పలుచోట్ల నిరసనలు

ప్రజాశక్తి అమరావతి : మండల కేంద్రమైన అమరావతిలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసనలో సిపిఎం మండల కార్యదర్శి బి.సూరిబాబు మాట్లాడారు. రాష్ట్రానికి బిజెపి తీవ్ర ద్రోహం చేసినా రాష్ట్రంలోని అధికార వైసిపి, ప్రతిపక్ష టిడిపి, జనసేన పల్లెత్తు మాట్లాడకపోవడం దారుణమన్నారు. కార్పొరేట్ రంగాన్ని కాపాడ్డానికే ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ ఉందని విమర్శించారు. నాయకులు సయ్యద్ మొహిద్దీన్‌వలి, టి.సుబ్బారావు, మాబూసుభాని, టి.కృష్ణ, పాల్గొన్నారు.

ప్రజాశక్తి - ముప్పాళ్ల : మండల కేంద్రమైన ముప్పాళ్లలో నిరసన అనంతరం తహశీల్దార్ భవానీ శంకర్‌కు వినతిపత్రం ఇచ్చారు. సిపిఎం మండల కార్యదర్శి జి.బాలకృష్ణ మాట్లా డారు. నాయకులు కె.సాంబశివరావు, కె.ప్రభాకర్, సీతారామిరెడ్డి, శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, వెంకటరెడ్డి, అమరలింగేశ్వరరావు పాల్గొన్నారు

అమరావతిలో నిరసన

మద్దతు ధరలు, కనీస వేతనం కోసం చలోఢిల్లీ

ప్రజాశక్తి - దాచేపల్లి

పంటలకు మద్దతు ధరలు, కార్మికులకు కనీస వేతనాలు, ఇతర సమస్యల పరిష్కారం కోసం ఏప్రిల్ 5న నిర్వహించే చలో ఢిల్లీని జయప్రదం చేయాలని రైతు సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి వై.గోపాలరావు పిలుపునిచ్చారు. ఈ మేరకు మండల కేంద్రమైన దాచేపల్లిలోని రసూల్ భవన్‌లో కార్మిక, కర్షక సంఘాల సదస్సు శుక్రవారం నిర్వహించారు. గోపాలరావు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందని, బ్రిటిష్ కాలం నుండి పోరాడి సాధించుకున్న హక్కులను కాలరాస్తోందని మండిపడ్డారు. వ్యవసాయాన్ని కార్పొరేట్లకు అప్పగించేందుకు మూడు నల్ల చట్టాలు చేయగా రైతులు సుదీర్ఘకాలం పోరాటం చేసి తిప్పికొట్టారని చెప్పారు. అయితే రైతులు పోరాట విరమణ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను నేటికీ నెరవేర్చలేదని విమర్శించారు. కార్పొరేట్లకు లాభాలు చేకూర్చే విధానాలు అవలంబిస్తున్నారని, ప్రభుత్వ రంగ సంస్థలను తెగనమ్ముతున్నారని చెప్పారు. కార్మికులకు కనీస వేతనం రూ.26 అమలు చేయాలని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి టి.శ్రీనివాసరావు మాట్లాడుతూ కార్మికులు, ఉద్యోగులను తాను అధికారంలోకి వచ్చాక పర్మినెంట్ చేస్తానని ప్రతిపక్ష నేతగా హామీనిచ్చిన జగన్‌మోహన్‌రెడ్డి అనంతరం ఆ హామీనీ విస్మరించారన్నారు. ఈ నేపథ్యంలో చలో ఢిల్లీకి అన్ని రంగాల కార్మికులు, రైతులు, కూలీలు తరలిరావాలని కోరారు. సదస్సులో నాయకులు బి.సైదులు, జె.శీను, ఆంజనేయరాజు, బషీర్ పాల్గొన్నారు.

నేడు, రేపు ఎబిసి పాఠశాల వార్షికోత్సవాలు

ప్రజాశక్తి-పిడుగురాళ్ల : పట్టణంలోని ఎబిసి పాఠశాల 40వ వార్షికోత్సవాన్ని శని, ఆదివారాల్లో ఘనంగా నిర్వహించనున్నట్లు పాఠశాల డైరెక్టర్ అనంతకృష్ణన్ అయ్యంగార్ తెలిపారు. ఈ మేరకు పాఠశాలలో శుక్రవారం విలేకర్లకు వివరాలు వెల్లడించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి, నందమూరి లక్ష్మీపార్వతి, మాజీమంత్రి మండలి బుద్ధా వెంకన్న, విజ్ఞాన్ విద్యాసంస్థల అధినేత లావు రత్తయ్య, హాస్యనటుడు బ్రహ్మానందం, సినీ గాయని ఎస్పీ శైలజ, సిని పాటల రచయిత చంద్రబోస్, యాంకర్ స్వప్న, మరికొందరు సినీ గాయకులు, నటులు హాజరవుతారని తెలిపారు. సుమారు 5 వేల మందితో కార్యక్రమం నిర్వహించబోతున్నామని, ఈ కార్యక్రమానికి హాజరవ్వాలంటే ప్రతి ఒక్కరూ గూగుల్ లింకు ద్వారా తాము పంపిన గూగుల్ ఫామ్ పూర్తి చేయాల్సి ఉంటుందని, వారికే అనుమతి ఉంటుందని తెలిపారు. 6304699360 నంబర్‌కు ఫోన్ చేస్తే గూగుల్ లింక్ పంపిస్తామని, శనివారం మధ్యాహ్నం 12 గంటల వరకే గూగుల్ ఫామ్ అనుమతి ఉంటుందని వివరించారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని, ఎస్పీ బాలు మ్యూజిక్ అకాడమీ ద్వారా 12వ ఎస్పీ బాలు స్మారక పురస్కారాన్ని సినీ గాయకులు ఎస్పీ శైలజకు అందిస్తామని చెప్పారు. ఇటీవల గోల్డెన్ క్లోత్ అవార్డు అందుకున్న సినీ గేయ రచయిత చంద్రబోస్‌కు సన్మానం ఉంటుందన్నారు. సమావేశంలో పాఠశాల ప్రిన్సిపల్ రమాదేవి, సిబ్బంది పాల్గొన్నారు.

ఆహ్వాన పత్రాన్ని ఆవిష్కరిస్తున్న యుటిఎఫ్ నాయకులు

యుటిఎఫ్ జిల్లా కౌన్సిల్ ఆహ్వాన పత్రం ఆవిష్కరణ

ప్రజాశక్తి - దాచేపల్లి

పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో ఆదివారం నిర్వహించే యుటిఎఫ్ ప్రథమ జిల్లా కౌన్సిల్ సమావేశాన్ని జయప్రదం చేయాలని నాయకులు కోరారు. ఈ మేరకు ఆహ్వాన పత్రాలను నారాయణపురంలోని యుటిఎఫ్ కార్యాలయంలో శుక్రవారం ఆవిష్కరించారు. జిల్లా కార్యదర్శి వి.నాగేశ్వరరావు, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు టి.ఆనంద్, పి.సుదర్శన్, గౌరవాధ్యక్షులు పి.సత్యానందరావు, కోశాధికారి వెంకట్రావు, డి.కొండలు, జిల్లా కౌన్సిల్ సభ్యులు జీవీ శ్రీనివాసరావు, ఎస్‌కె.మస్తాన్‌వలి, ఎస్.రాజేందర్, కె.మోజేష్, శ్రీశాంతి, సీతా మహాలక్ష్మి పాల్గొన్నారు.

భూ రీసర్వేపై ఆర్‌డిఒ పరిశీలన

ప్రజాశక్తి-ఈపూరు

భూ రీసర్వే పనులను వేగంగా పూర్తి చేయాలని ఆర్‌డిఒ శేషిరెడ్డి చెప్పారు. మండలంలోని కొండముట్లలో రీసర్వేను ఆయన శుక్రవారం పరిశీలించారు. అంగలూరు గ్రామంలో రీసర్వే పనులు యంత్రాల కొరతతో నత్తనడకన ఉందని, శాశ్వతంగా సర్వే యంత్రాన్ని అంగలూరుకు కేటాయించాలని గ్రామ రైతు దొడ్డ ఏడుకొండలు కోరారు. కార్యక్రమంలో తహశీల్దార్ ఆర్.వెంకటేశ్వర్లు నాయక్, మండల సర్వేయర్ పి.చండీరాణి, విఆర్ఒ పిచ్చయ్య, సచివాలయ సర్వేయర్లు పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి తీవ్ర అన్యాయం

గుంటూరు జిల్లాలో సిపిఎం, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసనలు, ధర్నాలు

పెదకాకానిలో

గుంటూరులో నిరసన

తుళ్ళూరులో

తాడేపల్లిలో ధర్నా

తెనాలిలో

ఫిరంగిపురంలో

దుగ్గిరాలలో

పెదనందిపాడులో


తాడికొండలో వినతి

ప్రజాశక్తి - మంగళగిరి : ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్లో రాష్ట్రానికి తీరని అన్యాయం జరిగిందని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు అన్నారు. సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రజలపై భారాల మోపి పెట్టుబడిదారులకు అనుకూలంగా ఉన్న కేంద్ర బడ్జెట్ కు నిరసనగా హెడ్ పోస్ట్ ఆఫీస్ వద్ద ధర్నా జరిగింది. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ బడ్జెట్లో విశాఖ రైల్వే జోన్ గాని, పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి గాని, కడప ఉక్కు ఫ్యాక్టరీ గాని ఎలాంటి నిధులు కేటాయించలేదని విమర్శిం చారు. అయినా రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ పై సానుకూలంగా స్పందించిందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పొరేట్లకు అనుకూలంగా ఉందని విమర్శించారు. కార్యక్రమంలో గుంటూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ ఎస్ చెంగయ్య, సిపిఎం రాజధాని కమిటీ కార్యదర్శి ఎం రవి, సిపిఎం సీనియర్ నాయకులు ఎం పకీరయ్య, సిపిఎం పట్టణ కార్యదర్శి వై కమలాకర్, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వివి జవహర్లాల్, నాయకులు జె శివ భవనారాయణ, కే వెంకటేశ్వర్లు, పి బాలకృష్ణ, టి సాంబి రెడ్డి, ఏ సాంబిరెడ్డి, యు దుర్గారావు, కే ప్రకాష్ రావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-గుంటూరు : ప్రజావ్యతిరేక కేంద్ర బడ్జెట్‌కు నిరసనగా సిపిఎం కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో అరండల్ పేట పోస్టాఫీస్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. పార్టీ నగర కార్యదర్శి వర్గ సభ్యులు కట్లగుంట శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ధర్నాలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎన్.భావన్నారాయణ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు తగిన నిధులు కేటాయించకుండా అన్యాయం చేసిందని విమర్శించారు. గ్రామీణ ఉపాధి హామీ పథకానికి అవసరమైన నిధులు కేటాయించకుండా రూ.90 వేల కోట్ల నుండి రూ.60 వేల కోట్లకు తగ్గించటం దారుణమన్నారు. కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి లక్కా అరుణ కుమారి, సిపిఎం పార్టీ నగర కార్యదర్శి వర్గ సభ్యులు బి.ముత్యాలరావు, ఎంఏ చిష్టీ, నగర నాయకులు షేక్ ఖాశిం షహీద్, ఆది నికల్సన్, షేక్ ఖాశిం వలి, షేక్ మస్తాన్ వలి, ఎం కిరణ్, షేక్ అబ్దుల్ సలీం పాల్గొన్నారు.

ప్రజాశక్తి - ఫిరంగిపురం : ఫిరంగిపురంలోని పోస్టాఫీసు వద్ద సిపిఎం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. నిరసనలో సిపిఎం గుంటూరు జిల్లా కమిటీ సభ్యులు బి లక్ష్మణరావు ప్రసంగించారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు సిహెచ్ వెంకటేశ్వర్లు, ఎ. అంకమ్మరావు, సి.హెచ్. సాంబ శివరావు, వై. నాగేశ్వరరావు, సి.హెచ్. రామారావు, బాల్‌రెడ్డి, సిహెచ్ అంజిరెడ్డి పాల్గొన్నారు

ప్రజాశక్తి - దుగ్గిరాల : కేంద్ర బడ్జెట్ కు వ్యతిరేకంగా సిపిఎం ఆధ్వర్యంలో దుగ్గిరాల మండల కేంద్రంలోని తపాలా కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గస భ్యులు ఈమని అప్పారావు మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్ ప్రజా వ్యతిరేక బడ్జెట్ అని ఈ బడ్జెట్ వల్ల పేదలు, రైతులు, కార్మికులు తీవ్రంగా నష్టపోతారని తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం దుగ్గిరాల మండల కార్యదర్శి జెట్టి బాలరాజు , సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు వల్లభనేని సాంబశివరావు, నాయకులు ఎన్ .యోగేశ్వరరావు, ఎం .నాగమల్లేశ్వరరావు, కే .కోటయ్య, బి .అమ్మిరెడ్డి, ఏసు పాదం ,శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తెనాలి: కేంద్రప్రభుత్వం బడ్జెట్ కేటాయింపుల్లో రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేసిందని సిపిఎం పట్టణ కార్యదర్శి కె.బాబుప్రసాద్ అన్నారు. కేంద్రప్రభుత్వ వైఖరిని ఖండిస్తూ సిపిఎం, సిఐటియూ. రైతు సంఘాల ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ మున్సిపల్ మార్కెట్ వద్ద ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో ఏపి రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ములకా శివసాంబిరెడ్డి, సిఐటియూ కార్యదర్శి షేక్ హుస్సేన్‌వలి, రైతు నాయకులు ఎం.సాంబశివరావు, ములకా శివకుమారి, పోస్టల్ శాఖ పెన్షనర్స్ నాయకులు పి.జోనేష్, సిఐటియూ నాయకులు కె.రవికుమార్, రాచూరి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పెదకాకాని : మండల కేంద్రమైన పెదకాకానిలో స్థానిక సిపిఎం కార్యాలయం నుండి మెయిన్ రోడ్డు వరకి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ నిరసిస్తూ నిరసన ప్రదర్శన నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై నేతాజీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో ఆంధ్ర రాష్ట్రానికి అన్యాయం చేసిందని విమర్శించారు. పోలవరానికి నిధులు, రాజధాని నిర్మాణానికి నిధులు రాయలసీమ ఉత్తరాంధ్ర వెనుకబడిన జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ రాష్ట్రానికి ప్రత్యేక హోదా లాంటి కేటాయింపులు లేవని అన్నారు. కేంద్ర ప్రభుత్వం చేస్తున్న చట్టాలు రాష్ట్రంలో ముందస్తు అమలు చేసే దాంట్లో జగన్మోహన్ రెడ్డి చాలా ఉత్సాహంగా ఉన్నారని, రైతుల బోర్లకు నీటి మీటర్లు పెట్టాలని ప్రతిపాదన ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి నన్నపనేని శివాజీ, నంబూరు శాఖ కార్యదర్శి ఎం శ్రీనివాసరావ్ను, బి బాబురావు, కే సత్యనారాయణ, బి సాంబయ్య పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పెదనందిపాడు రూరల్ : సిపిఎం ఆధ్వర్యంలో పెదనందిపాడు పాతబస్టాండ్ సెంటర్‌లో నిరసన తెలిపారు. కార్యక్రమంలో సి.పి.ఎం.పెదనందిపాడు మండల కార్యదర్శి దొప్పలపూడి రమేష్‌బాబు, నాయకులు ముద్దన వెంకటేశ్వర్లు, చుక్కా యానాదులు, మద్దూరి రమణ, తెలగతోటి రామరాజు , ఆటో కార్మికులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి -తాడికొండ : కేంద్ర బడ్జెట్ కు నిరసనగా తాసిల్దార్ కార్యాలయం వద్ద రైతు సంఘం నాయకుల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం తహసిల్దార్ ఫణీంద్ర బాబుకు వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కనకాల పూర్ణచంద్రరావు, రైతు సంఘం నాయకులు చింతల భాస్కరరావు, బాణావత్ భద్రయ్య, ఎం నాగరాజు, బి నాగరాజు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తాడేపల్లి : ప్రజల సంపదను క్రోనీ క్యాపిటలిజం ద్వారా కట్టబెడుతున్న ప్రధాని మోదీ, కార్పొరేట్ దిగ్గజం అదానీ గో బ్యాక్ అంటూ సిపిఎం కార్యకర్తలు పెద్దఎత్తున నినాదాలు చేశారు. దేశ సంపదను పరిరక్షించాలని కోరుతూ విభజన హామీలు అమలు చేయాలని, రాష్ట్రానికి తగు రీతిలో న్యాయం చేయాలని శుక్రవారం తాడేపల్లి తహశీల్దార్ కార్యాలయం ఎదురుగా సిపిఎం ఆధ్వర్యంలో పట్టణ నాయకులు వేముల దుర్గారావు అధ్యక్షతన నిరసన కార్యక్రమం నిర్వహించారు. సిపిఎం జిల్లా సీనియర్ నాయకులు జొన్నా శివశంకరరావు మాట్లాడుతూ ప్రజల ఆస్తులను కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం కార్పొరేట్లకు తాకట్టు పెడుతోందని విమర్శించారు. తాడేపల్లి మాజీ సర్పంచ్ దొంతిరెడ్డి శ్రీనివాసకుమారి మాట్లాడుతూ రాష్ట్రానికి అన్యాయం చేసిన బిజెపిపై అధికార వైసిపి, ప్రతిపక్ష టిడిపి నోరు మెదపకపోవడం దారుణమని విమర్శించారు. కార్యక్రమంలో తాడేపల్లి రూరల్ కార్యదర్శి దొంతిరెడ్డి వెంకటరెడ్డి, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు కె.కరుణాకర్‌రావు, పట్టణ కార్యదర్శి బి.వెంకటేశ్వర్లు, సుందరయ్య సాంస్కృతిక సేవాసమితి కన్వీనర్ గాదె సుబ్బారెడ్డి,నాయకులు ఎస్.ముత్యాలరావు, పి.గిరిజ, ె ఽ.మేరి, బి.రామారావు, ఎస్‌కె బాషా, డి.యోహాన్, డివి భాస్కరరెడ్డి, ఎం.శ్రీనివాసరెడ్డి, పి.కృష్ణ, సంసోన్, ఎ.రాంబాబు, ఎన్.దుర్గారావు, వి.శాస్త్రి, ప్రభాకర్, సుంకన్న, ఏసయ్య, కె.బేబి పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తుళ్లూరు : కేంద్ర బడ్జెట్లో రాజధానికి నిధులు కేటాయించకుండా దగా చేస్తున్న కేంద్రంలోని బిజెపి ని రాజధాని ప్రజలందరూ వ్యతిరేకించాలని, రానున్న కాలంలో బిజెపికి గుణపాఠం చెప్పాలని సిపిఎం రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం రవి అన్నారు. ప్రజా వ్యతిరేక కేంద్ర బడ్జెట్ కు నిరసనగా సిపిఎం రాజధాని డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో తుళ్లూరు లైబ్రరీ సెంటర్ వద్ద సిపిఎం ఆధ్వర్యంలో నాయకులు ఎం భాగ్యరాజు అధ్యక్షతన నిరసన తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం రాజధాని డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు వల్లభాపురం వెంకటేశ్వరరావు, సిపిఎం రాజధాని డివిజన్ నాయకులు పేరం బాబురావు, కుంభా ఆంజనేయులు, గుజ్జర్లపూడి వెంకటేశ్వరరావు, ఎస్‌కే సుభాని, పాబత్తుల వెంకటేశ్వరరావు, పి కృపారావు పాల్గొన్నారు.

క్రీడాజ్యోతిని వెలిగిస్తున్న జాన్సన్, తదితరులు

హిందూ ఫార్మసీలో స్పోర్ట్స్‌మీట్ ప్రారంభం

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక అమరావతి రోడ్డులోని హిందూ ఫార్మాసీ కళాశాలలో రెండ్రోజులపాటు జరిగే అంతర్ కళాశాలల ఆటల పోటీలు (స్పర్ధా స్పోర్ట్స్ మీట్) శుక్రవారం ప్రారంభమైంది. ప్రారంభ సభకు అధ్యక్షత వహించిన కళాశాల ఛైర్మన్ జూపూడి రంగరాజు మాట్లాడుతూ ఫార్మసీ విద్యార్థులకు విద్యతోపాటు, క్రీడల్లో పాల్గొనేలా తమ కళాశాలలో సదుపాయాలు కల్పిస్తున్నామని చెప్పారు. ముఖ్య అతిథిగా ఏఎన్‌యు డీన్, బోర్డ్ ఆఫ్ ఛైర్మన్ ప్రొఫెసర్ పి.జాన్సన్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ స్పోర్ట్స్ శిక్షణ పొందిన విద్యార్థులు అన్ని రంగాల్లో రాణిస్తూ తాము నిర్ధారించిన గమ్యాన్ని చేరగలరన్నారు. కళాశాల ఫిజికల్ డైరెక్టర్ అజిత్‌బాబు విద్యార్థులతో మార్చ్‌ఫాస్ట్ చేయించారు. ముఖ్య అతిథి జాతీయ జెండాను, ఛైర్మన్ కళాశాల జెండాను ఎగురవేశారు. తర్వాత పావురాళ్ళు, బెలూన్లను ఎగురవేసి స్పోర్ట్స్ మీట్ ప్రారంభించారు. ఈ పోటీలకు 25 కళాశాలల నుండి 650 మంది ఫార్మసీ విద్యార్థులు పాల్గొన్నారని ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వి.నాగభూషణం తెలిపారు. మొదటి రోజు మహిళా కబడ్డీ, మెన్ చెస్, ఉమెన్ చెస్ పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల సెక్రెటరీ డాక్టర్ ఎస్.మధుసూదనరావు, హానరరీ ఛైర్మన్ డాక్టర్ మన్నవ రాధాకృష్ణమూర్తి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రవికుమార్, ఫార్మా డి.డైరెక్టర్ డాక్టర్ పి.సీతారామయ్య, స్పోర్ట్స్ వ్యాఖ్యాత, రాష్ట్ర స్థాయి కబడ్డీ రిఫరీ వెలగా అమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

సేల్స్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శివకుమార్

జయలక్ష్మి మారుతి సేల్స్ అండ్ సర్వీస్ ప్రారంభం

ప్రజాశక్తి - తెనాలి

స్థానిక సుల్తానాబాద్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన జయలక్ష్మి మారుతి కార్ల షోరూమ్ సేల్స్, సర్వీసింగ్ సెంటర్‌ను శుక్రవారం ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెనాలి ప్రాంతంలో వ్యాపారాలు దినదినాభివృద్ధి చెందుతున్నాయని, అది ఈ ప్రాంత వాసులకు వరమని చెప్పారు. అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిన తెనాలి మరింత ఉన్నత స్థితికి తనవంతు కషి చేస్తున్నట్లు చెప్పారు. తొలుత మేనేజింగ్ డైరెక్టర్ ఎం నాంచారయ్య చౌదరి జ్యోతి ప్రజ్వలన చేశారు. ముందుగా బుక్ చేసుకున్న వినియోగదారులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా కార్ల తాళాలను అందించారు. కార్యక్రమంలో సీఈవో శ్రీనాథ్, జిఎం అభినవ్, ఏరియా మేనేజర్ నరేష్, షోరూం సిబ్బంది పాల్గొన్నారు.

వైసిపి వైద్య విభాగం జిల్లా అధ్యక్షులుగా డాక్టర్ వై.షేక్

ప్రజాశక్తి-గుంటూరు

వైసిపి డాక్టర్స్ సెల్ విభాగం జిల్లా అధ్యక్షులుగా గుంటూరు తూర్పు నియోజకవర్గానికి చెందిన డాక్టర్ యాకూబ్ షేక్ నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ అధిష్టానం నుంచి ఆదేశాలు వచ్చినట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. తనకు ఈ బాధ్యతలు అప్పగించిన సిఎం జగన్మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

సాదాబైలమా క్రమబద్ధీకరణకు దరఖాస్తులు

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

సాదా బైలమాల క్రమబద్ధీకరణకు రైతులు దరఖాస్తు చేసుకోవాలని పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. మండలంలోని పాకాలపాడులో సాదా బైలమాల క్రమబద్ధీకరణపై రైతులకు శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ 1-11-2022 ముందు పట్టా భూములకు సంబంధించి తెల్ల కాగితాలపై రాసుకున్న అన్ రిజిస్టర్డ్ అగ్రిమెంట్లను క్రమబద్ధీకరణకు మీసేవ కేంద్రాలు, గ్రామ సచివాలయాల ద్వారా తహశీల్దార్‌కు దరఖాస్తు చేసుకోవా లని సూచించారు. 30 రోజుల్లో విచారించి నిబంధనల ప్రకారం క్రమబద్ధీకరిస్తామని వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పట్టా భూములకు మాత్రమే క్రమబద్ధీకరణ వర్తిస్తుందని తెలిపారు. అసైన్డ్ భూములు, డీకే పట్టా భూముల విషయంలో క్రమబద్ధీకరణ పరిధిలోకి రావనీ వెల్లడిం చారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అవగాహనా కార్యక్రమంలో సత్తెనపల్లి ఆర్డీఓ బిఎల్ ఎన్.రాజకుమారి, తహశీల్దార్ కె.నగేష్, సర్పంచ్ టి.సుజాత,పాకాలపాడు సొసైటీ అధ్యక్షులు కె. వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పాకాలపాడులో రైతులకు అవగాహన కల్పిస్తున్న జాయింట్ కలెక్టర్

జగనన్న కాలనీల్లో నిర్మాణాల పరిశీలన

జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయా లని పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ అధికారులను ఆదేశించారు. సత్తెనపల్లి మండలంలోని గండ్లూరు లే అవుట్‌లలో జరుగుతున్న ఇళ్ల నిర్మాణాలను శుక్రవారం ఆయన పరిశీలించారు. లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని గృహ నిర్మాణ శాఖ అధికారులను ఆదేశించారు. ఆర్డీవో రాజకుమారి, మునిసి పల్ కమిషనర్ కె.షమీ,ఎంపిడిఒ జీవి సత్యనారాయణ, గృహ నిర్మాణ శాఖాధికారులు పాల్గొన్నారు.

ఏప్రిల్‌లో కలెక్టర్ ట్రోఫీ : కలెక్టర్

ప్రజాశక్తి- పిడుగురాళ్ల

ఏప్రిల్‌లో కలెక్టర్ ట్రోఫి నిర్వహిస్తామని కలెక్టర్ లోతేటి శివశంకర్ అన్నారు. స్కాలర్ డిగ్రీ కాలేజీ గ్రౌండ్‌లో భారత వనిత వార పత్రిక ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి కార్క్‌బాల్ క్రికెట్ పోటీలకు ముఖ్యఅతిథిగా శుక్రవారం ఆయన హాజరయ్యారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ శాఖలలో ఉన్న అధికారులందరితో కొత్త జిల్లా ఏర్పడి ఏడాది కావస్తున్న సందర్భంగా ఏప్రిల్‌లో కలెక్టర్ ట్రోఫిని నిర్వహించనున్నట్లు చెప్పారు. త్వరలోనే పిడుగురాళ్ల పట్టణంలో మినీ స్టేడియం ఏర్పాటు చేస్తామని అన్నారు. అనంతరం మొదటి బహుమతి పొందిన ఎస్ఎస్ టీమ్, రెండవ బహుతి పొందిన క్రేజీబాయ్స్, మూడవ బహుతి గణేష్ సీసీలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అండర్-14 క్రికెట్ టీమ్ మేనేజర్ సిహెచ్‌వి నాగరాజు, ఏపీజేఎఫ్ అధ్యక్షులు చెవులు కృష్ణాంజనేయులు, తహశీల్దార్ చక్రవర్తి, కమిషనర్ వెంకటేశ్వర్లు, ఎంపిడిఒ కాశయ్య పాల్గొన్నారు.

రీసర్వేను వేగవంతం చేయాలి

ప్రజాశక్తి-పెదకూరపాడు

భూముల రీ సర్వేని ఏకాంతం చేయాలని పల్నాడు జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ అన్నారు. మండలంలోని చిన్న మక్కెనలో జరుగుతున్న భూముల రీ సర్వేను ఆయన శుక్రవారం పరిశీలించారు. సర్వే చేసిన భూముల వివరాలను ఎప్పటికప్పుడు రికార్డులలో నమోదు చేయాలన్నారు. అలసత్వం వహించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఆయన కోరారు. వీఆర్వోలతో సమావేశమయ్యారు. వారికి పలు సలహాలు సూచనలు అందించారు. ఆర్డిఓ రాజకుమారి, తహశీల్దార్ క్షమారాణి, సర్వేర్ మాధవి, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

సబ్‌ప్లాన్‌పై శ్వేతపత్రం విడుదల చేయండి

ప్రజాశక్తి-నరసరావుపేట

ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని పదేళ్ల కాల పరిమితిని పెంచి జిఒ 7 విడుదల చేసి పెం చటాన్ని స్వాగతిస్తూ ఈ చట్టాన్ని చట్ట సవరణ చేయాలని దళిత గిరిజన బడ్జెట్ వాచ్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కన్వీనర్ అల్లాడి దేవకుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం దళిత గిరిజన బడ్జెట్ వాచ్ పల్నాడు జిల్లా కమిటీ సమావేశం ఎన్జీవో హోం నరసరావుపేటలో దళిత గిరిజన బడ్జెట్ వాచ్ జిల్లా కన్వీనర్ మల్లెల చిన్నప్ప అధ్యక్షతన జరిగింది. ఒక లక్ష 30 వేల కోట్లు ఖర్చు చేయడం వల్ల వచ్చిన ఫలితాలను అసెం బ్లీలో శ్వేత పత్రాన్ని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం జై భీమ్ భారత్ పార్టీ నరసరావుపేట నియోజకవర్గ ఇన్చార్జ్ గోదా జాన్ పాల్, ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు అడపా మోహన్ మాదిగ తదితరులు మాట్లాడారు.

ఏజెన్సీ ప్రాంతాలపై ప్రభుత్వం దృష్టి పెట్టాలి

ప్రజాశక్తి - చిలకలూరిపేట

ఏజెన్సీ ప్రాంతాల్లో గర్భిణీ స్త్రీలకు, కష్టాలు కన్నీళ్లు తెప్పిస్తున్నాయని స్వాతంత్రం వచ్చి 75 ఏళ్లు గడుస్తు న్న ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజన బతుకులు మారడం లేదని, గర్భిణిల పరిస్థితి దారుణంగా ఉందని ఎపి గిరిజన సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు బి. శ్రీను నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం తన సంఘం కార్యాలయంలో మాటాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లో ఆస్పత్రికి వెళ్లేందుకు కనీస సదుపాయాలు లేక, డోలీలనే నమ్ముకోవాల్సిన దుస్థితి అన్నారు.

'మిషన్ శోభకృత్'ను విజయవంతం చేయాలి

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లాలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'మిషన్ శోభకృత్' కార్యక్రమాన్ని జిల్లా అధికారులంతా సమన్వయంతో పనిచేసి విజయవంతంగా చేయాలని జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ లోని ఎస్ ఆర్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ ఆయా మండలాల స్పెషల్ ఆఫీసర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శుక్రవారం సాయంత్రం సమీక్ష సమావేశం నిర్వహించారు.

సమావేశంలో మొత్తం 9 అంశాలకు సంబంధించి "మిషన్ శోభకృత్" కార్యక్రమ విధి, విధానాలు నిర్వహించిన తీరును స్పెషల్ ఆఫీసర్లను అడిగి తెలుసుకున్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో పేరుకు పోయిన చెత్తా, చెదారం, ప్లాస్టిక్, నిరుపయోగ విద్యుత్ పరికరాలు, పేపర్లు, పుస్తకాలు, చెక్క వస్తువులు, శిథిలావస్థకు చేరిన భవ నాలు, సంపూర్తిగా మిగిలిపోయిన భవ నాలు, నిరుపయోగంగా మారిపోయిన పాత వాహనాల వివరాలను ఆయా మండలాల వారీగా జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. విద్యాశాఖలో సమయం దాటి పోయిన ప్రశ్న, జవాబు పత్రాలు, పాత పాఠ్య,రాత పుస్తకాలు, ఏళ్ల తరబడి పేరుకు పోయిన రికార్డులు, ప్రభుత్వ కార్యాలయాలకు సంబంధించిన పేపర్లు, పాత పుస్తకాలు, మాన్యువల్ ప్రకారం గుర్తించి, నిరుపయోగంగా మారిన వాటిని (డి.ఓ.ఎం) ద్వారా వేదికను తయారుచేసిన విధానాన్ని జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకుని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం తొలగించే ప్రక్రియ చేపట్టాలని ఆదేశించారు. ఉగాది నాటికి "మిషన్ శోభకత్" కార్యక్రమం తప్పనిసరిగా పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

నాగార్జునకొండను సందర్శించిన మార్కాపురం డిఎఫ్ఒ

అడవి పందుల సంచారంపై పరిశీలన

ప్రజాశక్తి - విజయపురిసౌత్

ప్రపంచ పర్యాటక కేంద్రమైన నాగార్జున కొండలో ఇటీవల అడవి పందుల సంచారం ఎక్కువ అవడంతో అటవీ శాఖ మార్కాపురం డిఎఫ్ఓ విగ్నేష్ అపావు శుక్రవారం కొండను సందర్శించారు. స్థానిక లాంచీ స్టేషన్ నుంచి అగస్త్యా లాంచీలో సిబ్బందితో కలిసి కొండకు వెళ్లారు.అడవి పందులు ధ్వంసం చేసిన మ్యూజియం, మాన్యుమెంట్స్ తదితర ప్రాంతాల్లో గార్డెన్ ను ఆయన పరిశీలించారు. పర్యాటకులకు అటవీ జంతువుల నుంచి రక్షణ కల్పించడమే అటవీ శాఖ ధ్యేయమని అన్నారు. కొండలో సర్వే నిర్వహించి అడవి పందులను బంధించనున్నట్లు పేర్కొన్నారు.ఆయన వెంట పురావస్తు శాఖ సి ఏ యూ.వెంకటయ్య,ఫారెస్ట్ రేంజర్ శ్రీనివాసులు,డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ కుసుమ కుమారి, ఎఫ్బిఓ అనిల్,ఎబిఓ ప్రవీణ్ ,సిబ్బంది ఉన్నారు.

రేపు యుటిఎఫ్ జిల్లా కౌన్సిల్ సమావేశం

ప్రజాశక్తి-ఈపూరు: ఈనెల 26న పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేటలో నిర్వహిస్తున్న యుటిఎఫ్ ప్రథమ కౌన్సిల్ సమావేశానికి యుటిఎఫ్ సభ్యులు హాజరై జయప్రదం చేయాలని ఈపూరు మండల శాఖ అధ్యక్షులు బి భాస్కరరావు కోరారు. ఈ సమావేశంలో విద్యారంగం, పరిణామాలపై చర్చ, యుటిఎఫ్ నివేదిక పై చర్చలు తీర్మానాలు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమానికి పిడిఎఫ్ ఎమ్మెల్సీలు హాజరవుతారని అలాగే యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెఎస్ఎస్ ప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొంటారని తెలిపారు.

అమరేశ్వరుడిని దర్శించుకున్న మంత్రి ఉషశ్రీ

ప్రజాశక్తి - అమరావతి

సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన అమరావతి అమరేశ్వరుని శుక్రవారం సాయంత్రం రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీ దర్శించుకున్నారు. తొలుత ఆలయానికి విచ్చేసిన మంత్రికి ఆలయ వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె ప్రత్యేక పూజలు నిర్వహించారు. తాడికొండ ఐసిడిసిఎస్ ప్రాజెక్ట్ సూపర్‌వైజర్ కె.సింహాచలం, సిబ్బంది పాల్గొన్నారు.

పదో తరగతి విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి-నూజెండ్ల

మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నూజెండ్ల నందు శుక్రవారం 10వ తరగతి విద్యార్థినీవిద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ మనస్తత్వ శాస్త్ర నిపుణులు (సైకాలజిస్ట్) ప్రత్యూష సుబ్బారావు పాల్గొన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నూజెండ్ల, మోడల్ స్కూల్, కేజీబీవీ నూజెండ్ల లో చదువుతున్న విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అన్నపూర్ణమ్మ, ఎంపిడిఒ జిలాని బాషా, పిఎంసి చైర్మన్ వంగూరు ప్రసాద్, ఎస్సీ ఎస్టీ కమిటీ మెంబర్ పౌలోస్ పాల్గొన్నారు.

వాటర్ ప్లాంట్లను తనిఖీ చేయండి

ప్రజాశక్తి-నరసరావుపేట

పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట ప్రజారోగ్యం దష్ట్యా పట్టణంలో ఉన్న మినరల్ వాటర్ ప్లాంట్ లను ఎప్పటికప్పుడు తనిఖీలు చేపట్టి నాణ్యమైన మంచి నీటి సరఫరాకు కషి చేయాలని మున్సిపల్ కమిషనర్ డి.రవీంద్ర కు సిపిఐ ఆధ్వర్యంలో శుక్రవారం వినతిపత్రం అందజేశారు. సిపిఐ పట్టణ కార్యదర్శి వైదన వెంకట్ మాట్లాడుతూ పట్టణ,మండలంలోని గ్రామాల్లో పుట్ట గొడుగుల్లా వాటర్ పేరిట శుద్ధజల యంత్రాలు పుట్టుకొస్తున్నాయని, వాటిని ప్రభుత్వ అధికారులు తనిఖీ చేసి ప్రజల ఆరోగ్యాలు కాపాడాలని కోరారు. వాటర్ ప్లాంట్ లో అధికంగా కెమికల్స్ కలుపుతుండడాన్ని అరికట్టాలని డిమాండ్ చేశారు.

తిరుణాళ్లలో పులిహోర పంపిణీ

ప్రజాశక్తి-ఈపూరు

మండలంలోని బొగ్గరంలో శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి తిరుణాళ్ల సందర్భంగా పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు స్థాపించిన శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆలయం వద్ద భక్తులకు పులిహోర ,గుగ్గిళ్ళు, తాగునీరును పంపిణీ చేశారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పోట్లూరి హైమావతి,టిడిపి నాయకులు రాపర్ల జగ్గారావు,గన్నమనేని వెంకయ్య,టి బాలయ్య, గోరంట్ల వెంకటరావు, చింత వెంకటరావు పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యాలయాల్లోని పాత సామగ్రి వేలానికి చర్యలు

ప్రజాశక్తి-ఈపూరు

పాఠశాలలు,ప్రభుత్వ కార్యాలయాలలో నిరుప యోగంగా ఉన్న పాత సామాగ్రిని ఒక ప్రాంతానికి చేర్చి వేలం వేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని మండల ప్రత్యేక అధికారిని జి.వరలక్ష్మి అన్నారు.మిషన్ శుభకత్ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని కేజీబీవీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిరుపయోగంగా ఉన్న కుర్చీలు, బల్లలు, కాగితాలు,ఇతర సామాగ్రిని పరిశీలించారు. సేకరించిన పాత నామాగ్రిని మండల కేంద్రంలో ఓ ప్రాంతానికి చేర్చి ప్రభుత్వ నిబంధనల ప్రకారం మార్చి 16 వ తేదీ నుండి 22వ తేది వరకు వేలం నిర్వహిస్తామని తెలిపారు.

ప్రజాశక్తి 7
గుంటూరు జిల్లా
శనివారం 25 ఫిబ్రవరి 2023

హరిత కార్మికుల సమస్యలను పరిష్కరించండి

సిఐటియు ధర్నా

ప్రజాశక్తి - మేడికొండూరు

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై. నేతాజీ డిమాండ్ చేశారు. పేరేచర్ల గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట జరిగిన ధర్నాను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. ముఖ్య మంత్రి చిరుద్యోగులందరికీ రూ.10 వేలు తక్కువ లేకుండా జీతం చెల్లిస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చారని, అధికారం లోకి వచ్చి నాలుగేళ్లు గడుస్తున్నా గ్రీన్ అంబాసిడర్లకు ఇప్పటికీ రూ.6000 చెల్లించడం అన్యాయమన్నారు. గ్రీన్ అంబాసిడర్లకు పదివేలకు తక్కువ లేకుండా జీతాలు చెల్లించాలని, రాష్ట్ర ప్రభుత్వమే వీరికి జీతాలు చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. జిల్లా పంచాయతీ అధికారి ఆదేశాల మేరకు పంచాయతీ కార్మికులకు వారాంతపు సెలవు, యూనిఫారం, సబ్బులు, గుర్తింపు కార్డులు ఇవ్వాలని అన్నారు. కౌలు రైతు సంఘం జిల్లా నాయకులు బొట్ల రామకష్ణ కార్మికుల ధర్నాకు సంఘీభావం వ్యక్తం చేశారు. ధర్నా అనంతరం పంచాయతీ కార్య నిర్వహణ అధికారి ఎస్. కే. రహిమాన్‌కు వినతి పత్రం అందించారు. పంచాయతీ కార్య నిర్వహణ అధికారి స్పందిస్తూ యూనిఫారం, గుర్తింపుకార్డులు నెల రోజుల్లోగా చెల్లిస్తామని, బకాయి జీతాలు ఈ నెలలో చెల్లిస్తామని, వారాంతపు సెలవు అమలు చేస్తామని, జీతాల పెంపుదల విషయమై పంచాయతీ బోర్డు సమావేశంలో తీర్మానించి అమలు చేస్తామని వాగ్దానం చేశారు. కార్యక్రమంలో పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి మోహన్, స్థానిక నాయకులు బాలరాజు, అంకమ్మరావు, మరియమ్మ అరుణకుమారి తదితరులు నాయకత్వం వహించారు.

ధర్నాలో మాట్లాడుతున్న సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై నేతాజీ

మాట్లాడుతున్న సిఐటియు ఫిరంగిపురం కార్యదర్శి షేక్ మస్తాన్ వలి

ప్రజాశక్తి - ఫిరంగిపురం

హరిత రాయబారులకు తొమ్మిది నెలల నుండి జీతాలు లేవని, వెంటనే అధికారులు సమస్యను పరిష్కరించాలని సిఐటియు ఫిరంగిపురం మండల కార్యదర్శి షేక్ మస్తాన్‌వలి డిమాండ్ చేశారు. శుక్రవారం ఫిరంగిపురం గ్రామపంచాయతీ కార్మికుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో ఫిరంగిపురం మండలం పంచాయతీ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి ఇబ్రహీం అనోక్, ఓర్సు బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

'అక్షయపాత్ర'కు రెండు వాహనాలు బహూకరణ

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

కీసర స్వర్ణ టోల్ వే ప్రైవేట్ లిమిటెడ్ టోల్ ప్లాజా ఆధ్వర్యంలో మంగళగిరి అక్షయ పాత్ర ఫౌండేషన్‌కు రెండు ఫుడ్ డెలివరీ వాహనాలను శుక్రవారం బహూకరించారు. ప్లాజా కంపెనీ సెక్రటరీ రమణ సాయి, అక్షయ పాత్ర ఫౌండేషన్ డీజీఎం రాజారావు వంటశాలలో 2 ఫుడ్ డెలివరీ వాహనాలను శుక్రవారం ప్రారంభించారు. ఈ వాహనాల ద్వారా రోజూ రెండు వేల మంది చిన్నారులకు మధ్యాహ్న భోజనం పంపిణీకి ఉపయోగపడతాయన్నారు. ఈ సందర్భంగా అక్షయపాత్ర ఫౌండేషన్ ప్రెసిడెంట్ వంశీధర దాసు మాట్లాడుతూ స్వర్ణ టోల్ వే ప్రైవేట్ లిమిటెడ్ కీసర టోల్ ప్లాజా వారికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో కీసర టోల్ ప్లాజా సిబ్బంది, అక్షయ పాత్ర సిబ్బంది పాల్గొన్నారు.

'సౌకర్యాలు లేని జగనన్న కాలనీలు : టిడిపి

ప్రజాశక్తి-పొన్నూరు రూరల్

జగనన్న కాలనీల్లో సౌకర్యాలు లేకపోవడంతో అక్కడ నివసించేందుకు ప్రజలు వెనుకాడుతున్నారని సంగం డైరీ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే ధూళి పాళ్ల నరేంద్రకుమార్ ఆవేదన అన్నారు. గురువారం స్థానిక 15వ వార్డులో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పట్టణంలో నిర్మిస్తున్న జగనన్న కాలనీల్లో గ్రామాలకు చెందిన ప్రజలకు ఇల్లు కేటాయించడం ఏమిటని ప్రశ్నించారు. మున్సిపల్ పరిధి లోని కమ్యూనిటీ స్థలాల భవనాలను సచివాలయాలుగా మార్చడం వల్ల ప్రజలకు అందాల్సిన మౌలిక సదుపాయాలు అందడం లేదన్నారు. నిబంధనల చట్టాల పేరిట ప్రతిపక్షాలను నిర్వీర్యం చేసేందుకు కుట్ర జరుగుతోందని ఆరోపించారు. స్థానిక 13,14 వార్డుల అభివృద్ధి గురించి వైసిపి నాయకుడు మల్లెల రాజు మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుందని, నియోజక వర్గాన్ని అభివృద్ధి చేసిన ఘనత మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్‌ది అయితే ఎస్సీలపైనే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టించిన ఘనతని వైకాపా నాయకులదని పొన్నూరు నియోజకవర్గ టిడిపి నేతలు ఘాటుగా విమర్శించారు. పొన్నూరు నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో శుక్రవారం వారు మీడియాతో మాట్లాడారు. నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎద్దు సోంబాబు,మండల పార్టీ అధ్యక్షుడు బండ్లమూడి బాబురావు మాట్లాడారు.

విద్యార్థినుల వెయిటింగ్ హాల్‌కు శంకుస్థాపన

ప్రజాశక్తి - పెదనందిపాడు రూరల్: ఎంపి సుజనా చౌదరి తన నిధుల నుండి అందజేసిన రూ.25 లక్షల నిధులతో పెదనందిపాడు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో విద్యార్థినిలు వేచి ఉండు భవనానికి శుక్రవారం కళాశాల పాలకవర్గ అధ్యక్షులు విశ్రాంత విజిలెన్స్ ఎస్పి కాళహస్తి సత్యనారాయణ శంకుస్థాపన చేశారు. సత్యనారాయణ మాట్లాడుతూ తాము అడిగిన వెంటనే కళాశాలకు నిధులు అందజేసిన సుజనా చౌదరికి కృతజ్ఞతలు తెలిపారు. దాతల సహకారంలో త్వరలో కళాశాల క్రీడా స్థలం లో వాకింగ్ టాక్ కూడా నిర్మించనున్నట్లు చెప్పారు. కళాశాలలో సోలార్ లైటింగ్, విద్యార్థుల వసతి గృహాన్ని త్వరలో ప్రారంభించనున్నామన్నారు. కళాశాల అభివృద్ధికి దాతల సహకారంతో సత్యనారాయణ చేస్తున్న కృషిని పలువురు ప్రశంసించారు. పాలకవర్గ సభ్యులు ఎన్.బాలకృష్ణ, ఎన్. వీరయ్య, బి. నాగేశ్వరరావు, కళాశాల ప్రిన్సిపాల్ జి.వీర రాఘవయ్య, ఎన్.సి.సి అధికారి పి.శ్రీనివాస్, ఇన్చార్జి కార్యాలయ నిర్వాహణాధికారి డి.లక్ష్మీనారాయణ, సుజిత్ మురళీ పాల్గొన్నారు

అభివృద్ధికి సిఎం పర్యటన నాంది పలకాలి

తెనాలి పట్టణ పరిసర ప్రాంత అభివృద్ధి సంఘం

ప్రజాశక్తి-తెనాలి

ఈనెల 27న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగనమోహన్‌రెడ్డి తెనాలి రానున్న నేపథ్యంలో ఆయన పర్యటన తెనాలి అభివృద్ధికి కీలక మలుపుకావాలని పట్టణ పరిసర ప్రాంత అభివృద్ధి సంఘం అధ్యక్షులు దరిశి శివకోటేశ్వరరావు అన్నారు. స్థానిక కార్యాలయం వద్ద శుక్రవారం సంఘ సభ్యులతో కలిసి ఆయన మాట్లాడారు. రెవిన్యూ డివిజన్ హెడ్‌క్వార్టర్‌గా, నూరేళ్ళ చరిత్ర కలిగిన స్పెషల్ గ్రేడ్ మున్సిపాలిటీగా ఉన్న తెనాలిని జిల్లా కేంద్రంగా ప్రకటించాలని, గుంటూరు జిజిహెచ్ తరువాత అంతటి ప్రాధాన్యత కలిగిన జిల్లా వైద్యశాల తెనాలిలో ఉందని, దానికి అనుసంధానంగా నర్సింగ్ కళాశాలను ఏర్పాటు చేయాలని, గతంలో ప్రజా ప్రతినిధులు చెప్పిన విధంగా మెడికల్ కళాశాలను మంజూరు చేయాలన్నారు. కొన్ని ఎయిడెడ్ జూనియర్ కళాశాలల సిబ్బందిని ప్రభుత్వంలో విలీనం చేసిన నేపథ్యంలో పట్టణంలో బాలబాలికలకు వేర్వేరుగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలను ఏర్పాటు చేయాలని, అలాగే తెనాలి-మంగళగిరి రోడ్డును దాదాపు రూ. 240 కోట్లతో విస్తరిస్తున్నట్లు స్థానిక ప్రజా ప్రతినిధులు ప్రకటించారని, దానికి నిధులు కేటాయించి, హామీ నెరవేర్చాలన్నారు. ట్రాఫిక్ అధికంగా ఉన్న నేపథ్యంలో తెనాలికి ఔటర్ రింగ్ రోడ్డు నిర్మించాలని, పట్టణంలో శిధిలావస్థలో ఉన్న పోలీసు క్వార్టర్లను పున:నిర్మించాలని, డ్రెయినేజ్ వ్యవస్థ మెరుగుపరిచేందుకు నిధులు కేటాయించాలని, యువ క్రీడాకారుల కోసం క్రికెట్ స్టేడియం ఏర్పాటుకు ముఖ్యమంత్రి ప్రకటన చేయాలని కోరారు.

నాటక కళాకారుడు శివకోటేశ్వరరావుకు సత్కారం

ప్రజాశక్తి-తెనాలిరూరల్

స్థానిక బోస్‌రోడ్డులోని పెమ్మసాని థియేటర్‌లో మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ సారథ్యంలో నిర్వహిస్తున్న ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల్లో శుక్రవారం ఎన్టీఆర్ నటించిన రామకృష్ణులు చిత్రాన్ని ఉచితంగా ప్రదర్శించారు. అలాగే శతజయంతి సత్కారాల పండుగలో భాగంగా పట్టణానికి చెందిన సాంఘిక, పౌరాణిక రంగస్థల కళాకారుడు రెడ్డి శివకోటేశ్వరరావును థియేటర్ కమిటీ సభ్యులు బాపయ్య చౌదరి, చంద్రవ్యాస్, సురేష్, హరీష్, పాములు సత్కరించారు.

అమృత్-2 కింద రూ.51 కోట్ల నిధులు

తాగునీటి పైపులైన్ల నిర్మాణానికి ఎంటిఎంసి తొలి బడ్జెట్ ఆమోదం

ప్రజాశక్తి-మంగళగిరి

కేంద్ర ప్రభుత్వం అమృత్-2 పథకానికి మంగళగిరి,తాడేపల్లి నగరపాలక సంస్థను ఎంపిక చేసిందని ఇందుకు రూ.51 కోట్లు కేటాయించిందని ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి చెప్పారు. మంగళగిరి,తాడేపల్లి కార్పొరేషన్ అభివృద్ధికి 2023-24 బడ్జెట్ ఆమోద సమావేశాన్ని శుక్రవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించారు. సమావేశానికి కమిషనర్ శారదా దేవి అధ్యక్షత వహించారు. ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, ఎమ్మెల్యే, అధికారులతో మంగళగిరి అభివృద్ధిపై చర్చించారు.

అనంతరం మీడియాతో ఎమ్మెల్యే మాట్లాడుతూ, మంగళగిరి- తాడేపల్లి నగరపాలక సంస్థగా ఆవిర్భవించిన తర్వాత రూ.344 కోట్ల అంచనా వ్యయంతో రూపొందించిన తొలి బడ్జెట్‌ను ఆమోదించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఇప్పటికే ఎఐబి స్కీం కింద మంగళగిరిలో మెగా కన్‌స్ట్రక్షన్స్ నేతృత్వంలో పైప్ లైన్ నిర్మాణం జరుగుతోందని, ఇక అమృత్-2 కింద తాగునీటి ప్రాజెక్టు నిర్మాణం పూర్తయితే ప్రజలకు నిరంతర నీటి సంఫరా సులభతరం అవుతుందని అన్నారు.

పాత మంగళగిరి మీదగా హైవేను కలుపుతూ...

ట్రాఫిక్ సమస్య పరిష్కార చర్యల్లో భాగంగా మంగళగిరి లోని గౌతమ బుద్ధ రోడ్డు నుండి పాత మంగళగిరి మీదుగా జాతీయ రహదారిని కలుపుతూ, రహదారిని విస్తరిస్తే బస్సులు ఆటోల రాకపోకల రద్దీ తగ్గుతుందని ఎమ్మెల్యే తెలిపారు. ఇందుకోసం నగరపాలక సంస్థ అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు.

భాగవతుల వారి వీధి విస్తరణపై వెనక్కి తగ్గం

నగరపాలక సంస్థ కార్యాలయం ఎదురుగా ఉన్న భాగవతుల వారి వీధి రహదారి విస్తరణ విషయంలో ఏ మాత్రం వెనక్కు తగ్గేది లేదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. కొందరు న్యాయస్థానాన్ని ఆశ్రయించినందున భూ సేకరణకు వెళ్లాలని న్యాయస్థానం తెలిపిందని అయినప్పటికీ టీడీఆర్ బాండ్లు ఇచ్చి ఒప్పించాలని మరో ప్రయత్నం చేస్తున్నట్లు చెప్పారు. అయినప్పటికీ సఫలీకృతం కాకపోతే భూ సేకరణకు వెళ్తామని ఇందుకు నిధులు కూడా కేటాయించే యోచనలో ఉన్నట్లు చెప్పారు. ఈ రహదారితో పాటు తెనాలి రోడ్డు విస్తరణ పూర్తయితేనే మంగళగిరిలో ట్రాఫిక్ సమస్య కొంతైనా తగ్గుతుందని చెప్పారు. పాత బస్టాండ్ వద్ద నిర్మాణం జరుగుతున్న చేనేత బజార్ భవన నిర్మాణం ఏప్రిల్ నాటికి 5 అంతస్తులు పూర్తవుతుందని చెప్పారు. మంగళగిరిలో సిపి కెమెరాలు ఏర్పాటుకు ప్రభుత్వం రూ. 50 కోట్లు కేటాయించిందని పోలీస్ శాఖ సూచించిన ప్రకారం త్వరలో నగరం మొత్తం సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామన్నారు. ఇంటి పన్నుల బకాయిలను త్వరితగతిన వసూలు చేసి ఆదాయం పెంచుకోవడం ద్వారా అభివృద్ధికి నిధులు సమకూర్చుకోవాలని అధికారులకు సూచించినట్లు తెలిపారు.

ప్రభుత్వ కార్యాలయాల నుండి రావాల్సిన పన్ను బకాయిలపై దృష్టి పెట్టాలని సూచించారు.ఇంటి పన్నులు, ఖాళీ స్థలాలకు పన్నుల కోసం వచ్చేవారిని తిప్పుకోకుండా త్వరితగతిన పన్నులు వేయాలని ఎమ్మెల్యే అధికారులను కోరారు. మంగళగిరి-తాడేపల్లి నగర పాలక సంస్థ కమిషనర్ శారదాదేవి, అడిషనల్ కమిషనర్ హేమమాలిని, అసిస్టెంట్ కమిషనర్ లక్ష్మీపతి డిఈ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కుంచనపల్లి హెల్త్ సెంటర్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

ఎంటీఎంసీ పరిధిలోని కుంచనపల్లిలో నిర్మాణం జరుపుకున్న అప్పర్ ప్రైమరీ హెల్త్ సెంటర్ ను శుక్రవారం మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకష్ణారెడ్డి అధికారులతో కలిసి పరిశీలించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వైద్య సిబ్బందికి కావాల్సిన మౌలిక వసతులను ఈ హెల్త్ సెంటర్‌లో ఏర్పాటు చేశామని, త్వరలోనే ఆసుపత్రిని ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. పరిశీలనా కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, వైఎస్‌ఆర్సిపి గ్రామ నాయకులు మిరియాల రాంబాబు, అమరా నాగయ్య, దొంతిరెడ్డి తిరుమలరెడ్డి, చాగంటి వెంకటరెడ్డి, కూరపాటి సాంబిరెడ్డి, నల్లపు డేవిడ్, బిరుదుగడ్డ. విజయేందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

విజ్ఞాన్ అధ్యాపకురాలికి పీహెచ్‌డీ

శాంతిశ్రీకి పిహెచ్‌డి పట్టా అందచేస్తున్న వీసీ

ప్రజాశక్తి-గుంటూరు : వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీ, ఐటీ విభాగానికి చెందిన అసోసియేట్ ప్రొఫెసర్ కుర్రా శాంతిశ్రీకి తమ యూనివర్సిటీ పీహెచ్‌డీ పట్టా అందజేసిందని విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ తెలిపారు. శాంతిశ్రీ 'ఏన్ ఎఫిసియంట్ కీ మేనేజ్‌మెంట్ స్కీమ్ ఫర్ మేనేజింగ్ గ్రూప్ ఆఫ్ యూజర్స్ ఇన్ క్లౌడ్ స్టోరేజ్ యూజింగ్ ఎల్లిప్టిక్-కర్వ్ అండ్ డిఫ్ఫీ-హెల్‌మన్ కీ ఎక్స్‌చేంజ్' అనే అంశంపై పరిశోధన చేశారని తెలిపారు. తెలియజేశారు. ఈమెకు వర్సిటీలోని ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అండ్ కంప్యూటర్ అప్లికేషన్స్ విభాగాధిపతి ప్రొఫెసర్ ఎన్.వీరాంజనేయులు గైడ్‌గా వ్యవహరించారన్నారు. ఈ సందర్భంగా శాంతిశ్రీకి వీసీ, ఆయా విభాగాల డీన్లు, అధ్యాపకులు అభినందించారు.

అరుదైన ఘనత సాధించిన 'మణిపాల్'

ప్రజాశక్తి-తాడేపల్లి : రాష్ట్రంలో వైద్య రంగచరిత్రలో మణిపాల్ ఆసుపత్రి మరో అరుదైన రికార్డు సొంతం చేసుకుంది. ఒక ఏడాదిలోనే అత్యంత క్లిష్టమయిన ఈఎన్‌టి, హెడ్ అండ్ నెక్, కాక్లియర్ ఇన్‌ప్లాంట్ 70కు పైగా ఆపరేషన్లు నిర్వహించి ఏకైక ఆసుపత్రిగా నిలిచిందని డాక్టరు వి.వెంకటకృష్ణ సందీప్ శుక్రవారం తాడేపల్లి మణిపాల్ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వెల్లడించారు. మూడేళ్ల అంతకంటే తక్కువ వయసు కలిగిన చిన్నారులకు బైలాటరల్ కాక్లియర్ ఇన్‌ప్లాంటేషన్ ఆపరేషన్ 10కి పైగా విజయవంతంగా నిర్వహించినట్లు, ఈ ఘనత కూడా రాష్ట్రంలో మణిపాల్ కే దక్కడం గర్వకారణమని పేర్కొన్నారు. అతిసున్నితమైన ఈ ఆపరేషన్లను పిల్లలందరికీ ఉచితంగా అందించడం మరో విశేషమని చెప్పారు. ముఖ్యమంత్రి సహాయ నిధి, డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ ద్వారా ఇప్పటివరకూ 70 మందికి పైగా పిల్లలు చికిత్స పొందడంతో పాటు ప్రస్తుతం వారు పూర్తి ఆరోగ్యంగా ఉన్నారని చెప్పారు. ఆపరేషన్ చేయించుకున్న పిల్లలందరినీ మీడియా ముందు వారి తల్లిదండ్రులతో సహా హాజరుపరిచారు. ఆడియోలాజిస్ట్ డాక్టర్ శ్రీధర్ జాస్తి మాట్లాడుతూ కొంతమంది పిల్లలు పుట్టకతోనే వినికిడి సమస్య కలిగి ఉంటారని తెలిపారు. అలాంటి వారికి మణిపాల్‌లో పూర్తి స్థాయిలో కౌన్సెలింగ్ ఇవ్వడతో పాటు కాక్లియర్ ఇంప్లాంటేషన్ గురించి వివరించడంతో పాటు ఉచిత వైద్యం అందించడం జరిగిందని తెలిపారు. వైద్య సేవలు పూర్తయిన తర్వాత పిల్లల్లో వినికిడి సమస్య లేకుండా మామూలుగా మాట్లాడగలుగుతున్నారని చెప్పారు. మణిపాల్ ఆసుపత్రి డైరెక్టర్ డాక్టర్ సుధాకర్ కంటిపూడి మాట్లాడుతూ కాక్లియర్ ఇన్‌ప్లాంటేషన్ సర్జరీలు చేయడంలో రాష్ట్రంలో మణిపాల్ మొట్టమొదటి స్థానంలో ఉందని వివరించారు. ఈ ఘనత సాధించిన డాక్టర్ వి. వెంకటకృష్ణ సందీప్, డాక్టర్ ఎ.జయకృష్ణ, ఆడియోలాజిస్ట్ శ్రీధర్ జాస్తిలకు అభినందనలు తెలిపారు.

సీజీజీబీకు జాతీయ స్థాయి పురస్కారం

ప్రజాశక్తి-గుంటూరు

చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు జాతీయ స్థాయి ఎంఎస్ఎంఈ పురస్కారం పొందింది.సూక్ష్మ చిన్న మధ్య తరహా పరిశ్రమలను ఆదుకునేందుకు కేంద్రం చేయూత అందిస్తున్న పథకాలలో భాగంగా రాష్ట్రంలో చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు ఆధ్వర్యములో ఎంఎస్ఎంఈలకు 2022 ఆర్ధిక సంవత్సరములో రూ.68.88 కోట్లను మంజూరు చేసింది. 2022 మార్చి 31కి ఎంఎస్ఎంఈ విభాగం లో బ్యాంకు మొత్తం రుణాలు రు.442.82 కోట్లు ఉన్నాయి. పారిశ్రామిక రంగంలో బ్యాంకు అందించిన సేవలకు గుర్తింపుగా న్యూ ఢిల్లీలో గురువారం సీఐఎంఎస్ఎంఈ సంస్థ నిర్వహించిన ఎంఎస్ఎంఈ బ్యాంకింగ్ ఎక్సలెన్స్ అవార్డ్స్ - 2022 సమావేశంలో సిజీజీబీని ఉత్తమ రీజినల్ రూరల్ బ్యాంకుగా ప్రకటించారు. ఈ సందర్భంగా కేంద్ర జలవనరుల శక్తి శాఖ మంత్రి గజేంద్ర సింగ్ శఖావత్, కేంద్ర ఎంఎస్ఎంఈ మంత్రిత్వ శాఖ అడిషనల్ సెక్రెటరీ డాక్టర్ రజనీష్ చేతుల మీదుగా బ్యాంకు చైర్మన్ టి. కామేశ్వరరావు, క్రెడిట్ డిపార్ట్మెంట్ హెడ్ టి. రఘురామ్, క్రెడిట్ డిపార్ట్మెంట్ సీనియర్ మేనేజర్ వి.ఎస్.పవన్‌కుమార్ పురస్కారాన్ని అందుకున్నారు. బ్యాంకు సాధించిన ఈ అవార్డును కర్తవ్య నిర్వహణే ధ్యేయంగా భావించి, నిర్విరామ సేవలు అందించిన ప్రతి ఉద్యోగికీ అంకితం ఇస్తున్నామని బ్యాంకు చైర్మన్ కామేశ్వరరావు తెలిపారు.

పురస్కారం అందుకుంటున్న బ్యాంకు చైర్మన్ కామేశ్వరరావు, అధికారులు

నూతన భవనంలోకి చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు

ప్రజాశక్తి-తాడేపల్లి : తాడేపల్లిలోని చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకును నూతన భవనంలో శుక్రవారం గుంటూరు జిల్లా జాయింట్ కలెక్టర్ జి.రాజకుమారి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల ఆర్థిక అవసరాలు తీర్చడంలో చైతన్య గోదావరి బ్యాంకు చేస్తున్న సేవలు ఆమోఘమని కొనియాడారు. ముఖ్యంగా బ్యాంకు రుణాలు డ్వాక్రా గ్రూపులు, రైతులు, కౌలు రైతులకు అందిస్తున్న సేవలు అమోఘంగా ఉన్నాయని ప్రశంసించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం తీసుకొచ్చిన పథకాలకు సంబంధించిన ఖాతాదారులకు నిధులు అందజేయడంలో తాడేపల్లి శాఖ ప్రముఖ పాత్ర పోషిస్తుందని తెలిపారు. డ్వాక్రా గ్రూపు మహిళల పిల్లల చదవులకు అధికా ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. విద్య కోసం వెచ్చించే ప్రతిరూపాయి ఖచ్చితంగా మంచి లాభాలతో తిరిగి వస్తుందని అభిప్రాయపడ్డారు. బ్యాంకు చైర్మన్ టి.కామేశ్వరరావు మాట్లాడుతూ ఎంఎస్ఇ రంగంలో బ్యాంకు చేసిన సేవలకుగాను జాతీయ స్థాయిలో ఎస్ఐఎం-ఎస్ఎంఇ అవార్డు వచ్చింనందుకు అభినందనలు తెలిపారు. ఇందులో బ్యాంకు సిబ్బంది కృషి దాగి ఉందని చెప్పారు. ఖాతాదారుల ప్రయోజనాలే లక్ష్యంగా తీము పని చేస్తున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలోని ఎనిమిది జిల్లాల్లో 27 లక్షల ఖాతాదారుల అభిమానంతో బ్యాంకు దినదినాభివృద్ధి చెందుతుందని తెలిపారు. సంవత్సరానికి వార్షిక టర్నోవర్ 17 వేల కోట్ల రూపాయలు ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా లీగర్ మేనేజర్ టి.వీరారెడ్డి, బ్రాంచి మేనేజర్ టి.పవన్‌కుమార్, మరియు బ్యాంకు సిబ్బంది, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

నూతన భవనాన్ని ప్రారంభిస్తున్న జెసి

సిఐఎస్‌కు జెకెసి విద్యార్థులు ఎంపిక

ప్రజాశక్తి-గుంటూరు

ఇఐఎస్ జెకెసి కాలేజిలో నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో 120 మంది విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఐ.నాగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. 300 మంది విద్యార్థులు ప్రాంగణ ఎంపికలకు హాజరవగా, వివిద దశల్లో నిర్వహించిన ఎంపికల్లో 120 మంది డిగ్రీ ఫైనల్ ఇయర్ విద్యార్థులు రూ.2.40 లక్షల వార్షిక వేతనంతో ఎంపికయ్యారన్నారు. ఆయా విద్యార్థులకు కళాశాల అధ్యక్షులు డాక్టర్ ఆర్.శ్రీనివాస్, సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ జె.మురళి మోహన్, పీజీ కోర్సుల డైరెక్టర్ ఎస్ఆర్‌కె ప్రసాద్, ప్రాంగణ ఎంపికల అధికారి డాక్టర్.వై.సురేష్‌బాబు అభినందనలు తెలిపారు.

పోరాట యోధుడు సింహాద్రి శివారెడ్డి

శివారెడ్డి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఘన నివాళి : సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు

మంగళగిరి సభలో మాట్లాడుతున్న పాశం రామారావు

ప్రజాశక్తి - మంగళగిరి :తెలంగాణ సాయుధ పోరాటానికి తన అండదండలిచ్చి గుంటూరు జిల్లా ఉద్యమ వ్యాప్తికి చిరస్మరణీయమైన సేవలందించిన సింహాద్రి శివారెడ్డి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు అర్పించే నివాళి అని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు అన్నారు. శుక్రవారం సిపిఎం రాష్ట్ర నాయకులు, గుంటూరు జిల్లా ఉద్యమ నేత సింహాద్రి శివారెడ్డి ఆరవ వర్ధంతి సభ మంగళగిరి సిపిఎం కార్యాలయంలో పట్టణ కార్యదర్శి వై కమలాకర్ అధ్యక్షతన నిర్వహించారు. తొలుత సిపిఎం రాష్ట్ర నాయకులు సింహాద్రి శివారెడ్డి చిత్రపటానికి ఆ పార్టీ జిల్లా కార్యదర్శి పాశం రామారావు, సిపిఎం సీనియర్ నాయకులు జెవి రాఘవులు, సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం రవి, సిపిఎం సీనియర్ నాయకులు ఏం పకీరయ్య, రైతు సంఘం నాయకులు సింహాద్రి ఆది శేఖర్ పూలమాలవేసి నివాళులర్పించారు. రామారావు తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ గుంటూరు తాలూకా ప్రాంతాలలో సిపిఎం అభివృద్ధికి ఆయన చేసిన కృషి మరువలేనిదన్నారు. గుంటూరు జిల్లాలో ఉద్యమాలను నిర్వహించడంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. మంగళగిరి ప్రాంతంలో ప్రస్తుతం 60 సంవత్సరాలు పైబడిన సిపిఎం నాయకులు అంతా సింహాద్రి శివారెడ్డి తయారు చేసిన వారేనని తెలిపారు. సిపిఎం సీనియర్ నాయకులు జెవి రాఘవులు మాట్లాడుతూ సింహాద్రి శివారెడ్డి మంగళగిరి ప్రాంతంలో సిపిఎం అభివృద్ధికి నిరంతరం శ్రమించారని అన్నారు. శివారెడ్డి ఉద్యమ స్ఫూర్తితో మంగళగిరి నియోజకవర్గంలో కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు వివి జవహర్లాల్, జి బాబు వర ప్రసాదు, పి బాలకృష్ణ, ఎం భాగ్యరాజు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-గుంటూరు :సిపిఎం గుంటూరు జిల్లా కార్యాలయంలో సింహాద్రి శివారెడ్డి 6వ వర్ధంతి సభ నిర్వహించారు. సిపిఎం నాయకులు ఎండి అక్బర్, సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు చిత్ర పటానికిపూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతు శివారెడ్డి జిల్లాలో సిపియం పార్టీ నిర్మాణానికి ఎనలేని కృషి చేశారని, కొండవీటి వాగు ముంపు సమస్య, రైతులకు గిట్టుబాటు ధరల కోసం పోరాటాలు నడిపారని తెలిపారు. కార్యక్రమంలో సిపియం నాయకులు వై.కృష్ణ కాంత్, ఎ నికల్సన్, కె.శ్రీనివాసరావు, కె సుధీర్, సిహెచ్ శంకర్‌తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పెదకాకాని :మండల కేంద్రమైన పెదకాకానిలోని సుందరయ్య నగర్ కాలనీలో గల సిపిఎం కార్యాలయంలో శుక్రవారం సిపిఎం రాష్ట్ర నాయకులు సింహాద్రి శివారెడ్డి6వ వర్ధంతి సభ సిపిఎం మండల కార్యదర్శి నన్నపనేని శివాజీ అధ్యక్షతన సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వైనేతాజీ ప్రసంగించారు. పెదకాకాని సుందరయ్య కాలనీ నంబూరు ఆలీ రఫత్ నగర్ నిర్మించిన దాంట్లో సింహాద్రి శివారెడ్డి కీలక పాత్ర పోషించారని తెలిపారు. సింహాద్రి శివారెడ్డి చిత్రపటానికి తొలుత సిపిఎం మండల కమిటీ సభ్యులు నర్రి శెట్టి నాగరత్నం పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎం శ్రీనివాసరావు, కోటిపల్లి సత్యనారాయణ, బురదగుంట సాంబయ్య, బేతపూడి బాబురావు, జెట్టి రాజలక్ష్మి, ఏ నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

దుగ్గిరాల : దుగ్గిరాల సిపిఎం కార్యాలయంలో సింహాద్రి శివారెడ్డి వర్ధంతి సభలో సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఈమని అప్పారావు ప్రసంగించారు. ముందుగా శివారెడ్డి చిత్రపటానికి ఈమని అప్పారావు, వి సాంబశివరావు, పూలమాల వేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో నాయకులు ఎన్ .యోగేశ్వరరావు, ఎం .నాగమల్లేశ్వరరావు, బి .అమ్మిరెడ్డి , కే .కోటయ్య, ఏ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తాడేపల్లి: శివారెడ్డి వర్ధంతి సందర్భంగా శుక్రవారం రాత్రి తాడేపల్లి మేకా అమరారెడ్డి భవన్, రాజధాని ముఖద్వారమైన ఉండవల్లి సిపిఎం కార్యాలయంలో వర్ధంతి సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలకు వేముల దుర్గారావు, ఈమని రామారావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రూరల్ కార్యదర్శి దొంతిరెడ్డి వెంకటరెడ్డి, రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం.రవి ప్రసంగించారు. కార్యక్రమంలో పిఎన్ఎం రాష్ట్ర నాయకులు గాదె సుబ్బారెడ్డి, పట్టణ కార్యదర్శి బూరుగ వెంకటేశ్వర్లు, సుందరయ్య సేవా సమితి కన్వీనర్ గాదె సుబ్బారెడ్డి, సోలా ముత్యాలరావు, వై.బర్నబస్, ఎం.శ్రీనివాసరెడ్డి, డి.భాస్కరరెడ్డి, డి.కోదండరామయ్య, వెంకన్న, ఎన్.దుర్గారావు, ఉండవల్లిలో వి.వెంకటేశ్వరరావు, సిహెచ్. సుందరరావు, రాఘవులు, గాంధీ, భక్తిరెడ్డి, పార్థసారధి, శివయ్య పాల్గొన్నారు.

ప్రజాశక్తి - ముప్పాళ్ల :సింహాద్రి శివారెడ్డి వర్ధంతి సభ పల్నాడు జిల్లా ముప్పాళ్ల సిపిఎం కార్యాలయంలో నిర్వహించారు. ముందుగా నాయకులు శివారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గుంటుపల్లి బాలకృష్ణ, నాయకులు రావిపాటి వెంకటేశ్వర్లు, కె సాంబశివరావు, టి అమరలింగేశ్వరరావు, కె ప్రభాకర్, సత్యన్నారాయణరెడ్డి పాల్గొన్నారు.

ఉండవల్లిలో

తాడేపల్లి సిపిఎం కార్యాలయంలో

పెదకాకానిలో నివాళి